01ATP19F_01ATP19F.qxd 19-08-2025 PM 11:30 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 20 ఆగష్టు 2025 పేజీలు : 04


# అనంతపురం ఎమ్మెల్యే ఆడియోపై భగ్గుమంటున్న జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు

- పలుచోట్ల నిరసనలు - ఆడియోపై జూనియర్ ఎన్టీఆర్ స్పందన
- వ్యక్తిగత దూషణలు పక్కనపెట్టి ప్రజా సమస్యలపై పోరాడాలని హితువు.
- ఆడియో పై సమగ్ర విచారణ జరపాలంటున్న ప్రభాకర్ చౌదరి




అనంతపురం నగరంలోని క్లాక్ టవర్ వద్ద జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు వేసిన ఫ్లెక్సీ ఆకట్టుకుంటుంది. జూనియర్ ఎన్టీఆర్ చిత్రంపై నన్నెవరూ ఆపలేరు అంటూ రాసి ఫ్లెక్సీ వేయడం ఆసక్తికరంగా ఉంది..

**అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో**

సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ 2 సినిమా రిలీజ్ సందర్భంగా ఇటీవల అనంతపురం ఎమ్మెల్యే ఒక వ్యక్తితో బూతులు తిట్టిన ఆడియో వైరల్ ఆయన నేపథ్యంలో అనంతపురం జిల్లాతో పాటు కర్నూలు, చిత్తూరు , తదితర జిల్లాలో జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు నిరసనలకు దిగుతున్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ ఈ విషయంలో జూనియర్ ఎన్టీఆర్ కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అనంతపురం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు నిరసన వ్యక్తం చేయడంతో పాటు పలుచోట్ల కూడా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నారు.. జూనియర్ ఎన్టీఆర్ నటించిన వార్ 2 సినిమాను అనంతపురంలో ఆడించే ప్రశ్నలేదని అంటూ జూనియర్ ఎన్టీఆర్ ను ఒక వ్యక్తితో తిట్టిన ఆడియో వైరల్ అయింది..ఆ ఆడియో నాది కాదు ఎవరో కావాలని నాపై కుట్రపడి ఇలా చేశారని అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఒక వీడియో సందేశం ద్వారా స్పష్టం చేశారు.. అయినప్పటికీ జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు తమ నిరసనను కొనసాగిస్తూనే ఉన్నారు.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్ తో పాటు రాష్ట్రంలో మరో ఇద్దరు ఎమ్మెల్యేల వ్యవహార శైలిపై దర్యాప్ చేసి ఇవ్వాలని పార్టీ ముఖ్యులను ఆదేశించారు. సీఎం ఎలాంటి చర్యలు తీసుకుంటాడు అన్నది పార్టీ కార్యకర్తల్లో చర్చనీయాంశంగా మారింది.

**వ్యక్తిగత దూషణలు ఏంటి అని జూనియర్ ఎన్టీఆర్ ఆక్రోషం :**

అనంతపురం ఎమ్మెల్యే ఆడియోపై ఒక వీడియో సందేశం ద్వారా సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ స్పందించారు. ఆ వీడియో కూడా వైరల్ అవుతోంది. ఆ వీడియోలో జూనియర్ ఎన్టీఆర్ ఏమన్నారు అంటే... వ్యక్తిగత దూషణలు వ్యక్తిగత విమర్శలు ఉండరాదు. నిన్నటి సంఘటన నా మనస్సును కలిచివేసింది. రాజకీయ నాయకులు ప్రజా సమస్యలు పక్కనపెట్టి వ్యక్తిగత దూషణలకు దిగడం ఏంటి ? ఇలాంటి చర్యలు అరాచక పాలనకు నాంది కలిగించినట్లు అవుతోంది. ఇప్పటికైనా రాజకీయ నాయకులు ఇలాంటి సంస్కృతి వీడనాడి ప్రజా సమస్యలపై పోరాడాలని సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ హితువు పలికారు.

**సమగ్ర విచారణ జరపాలంటున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి :**

సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్‌ను ఒక ఆడియో ద్వారా అనుచిత వ్యాఖ్యలు చేసిన సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని, అవసరమైతే సిట్ వేయాలని టిడిపి నేత, అనంతపురం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభాకర్ చౌదరి తాజాగా ఓ ఛానల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ ఆడియో వెనుక తన పాత్ర కూడా ఉందని అనంతపురం ఎమ్మెల్యే అనుమానం వ్యక్తం చేసిన నేపథ్యంలో సమగ్ర విచారణ జరపాలని, ఆడియోను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపాలని, ఫోన్‌లో సంభాషణను పరిశీలించేందుకు ఆ ఆడియో వెనుక అనుమానం ఉన్న ఆ ఇద్దరి ఫోన్‌ల వివరాలు, డేటాను పరిశీలించాలన్నారు. ఈ ఆడియో వివాదం తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కు, సినీనటుడు జూనియర్ ఎన్టీఆర్‌కు సంబంధం లేదన్నారు. ఎన్టీఆర్ కుటుంబం అంటే టిడిపి కార్యకర్తలకు, నాయకులకు ఎంతో గౌరవం అని, జూనియర్ ఎన్టీఆర్ నటించిన పలు సినిమాల్లో మంచి నటన ప్రదర్శించినట్లు ప్రభాకర్ చౌదరి వివరించారు.



## తాడిపత్రి అరాచకాలపై సిట్ తో విచారణ జరిపించాలి

- విచారణ జరిగితే నేను దౌర్జన్యం చేశానో జెసి ప్రభాకర్ రెడ్డి దౌర్జన్యం చేశారో తేలుతుంది
- తాడిపత్రిలో ఎమ్మెల్యే అసలు ఉన్నారా..?
- తాడిపత్రి ప్రజలు నన్ను అడ్డుకుంటే నా ఇల్లు రాసిస్తా..
- తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి డిమాండ్

వివరాలు 4 లో















# మీ పనితీరే.. మీ భవిష్యత్..!

- 'నక్షా' సర్వేతో ప్రజల ఆస్తులకు భద్రత - అవగాహన కల్పించి అనుమానాలు నివృత్తి చేయండి
- డిజిటలైజేషన్‌తో అక్రమ రిజిస్ట్రేషన్లకు చెక్ - గడువులోపు సర్వే పూర్తి చేయకుంటే ఉద్యోగాలుండవ్..
-'నక్షా' టీంలకు సిడిఎంఏ సంపత్ కుమార్ హెచ్చరిక






నక్షా సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సిడిఎంఏ సంపత్ కుమార్, హాజరైన నక్షా బృందం సభ్యులు

**అనంతపురం ఆగస్టు 19 ప్రభాతవార్త**

మీ పనితీరే.. మీ భవిష్యత్‌ను నిర్ణయిస్తుందని, 'నక్షా' సర్వేతో ప్రజల ఆస్తులకు పూర్తి స్థాయి భద్రత వుంటుందన్న అవగాహన కల్పించి, ఏవైనా అనుమానాలు వుంటే నివృత్తి చేయాలని, డిజిటలైజేషన్ ద్వారా అక్రమ రిజిస్ట్రేషన్‌లకు చెక్ పెట్టొచ్చని, గడువులోపు సర్వే పూర్తి చేయకుంటే సస్పెండ్‌లు వుండవని ఏకంగా ఉద్యోగాల నుంచి డిస్మిస్ చేస్తామని 'నక్షా' టీంలకు కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ (సిడిఎంఏ) సంపత్ కుమార్ హెచ్చరించారు. మంగళవారం స్థానిక నగరపాలక సంస్థ నూతన సమావేశపు హాలులో నగర కమిషనర్ బాలస్వామి అధ్యక్షతన నేషనల్ జియోస్పాటికల్ నాలెడ్జ్-బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హ్యాబిటేషన్ (నక్షా) (జాతీయ భౌగోళిక జ్ఞాన ఆధారిత పట్టణ నివాస భూ సర్వే)పై మిగతా 4 లో...

# అనర్హులంటూ నోటీసులిచ్చిన వాళ్లను ఏమిచేయాలో చెప్పండి

-కలెక్టర్ గారూ.. స్పందించి చర్యలు తీసుకోకుంటే వైద్యవృత్తిపై ప్రజల్లో నమ్మకం పోతుంది

**అనంతపురం ఆగస్టు 19 ప్రభాతవార్త**

బోగస్ వికలాంగ పింఛన్లు ఏరివేతకు ఓ వైద్య బృందాన్ని ఇటీవల కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయగా ఆ బృందం నగరంలో కళ్ళులేని (గుడ్డి)వాళ్ళ లాగా కొందరికి అనర్హత నోటీసులు జారీ చేశారని చెప్పవచ్చు. ఈ వైద్య బృందాలు చేసిన తప్పిదానికి కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పూర్తి నమ్మకం కోల్పోయే ప్రమాదం ఎంతైనా వుందని చెప్పవచ్చు. కంటిచూపు మందగించి, కదలలేక జీవచ్ఛవంగా వున్నవారికి సైతం అనర్హులంటూ నోటీసులు జారీ చేశారంటే ఈ నోటీసులు పంపిణ వైద్య బృందాన్ని ఏమని అభివర్ణించాలో అంతుచిక్కడంలేదు. కార్యాలయంలో ఉద్యోగులు, ఏదేని పనినిమిత్తం వచ్చిన వారు వీరి దీనదుస్థితిని చూసి ముక్కున వేలేసుకున్నారు. కలెక్టర్ గారూ.. మీరే స్పందించి ఇలాంటి వాళ్లను అనర్హులుగా గుర్తించి నోటీసులు పంపిణ వైద్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోకుంటే ఇటుప్రజల్లో,అటు ప్రభుత్వంపై నమ్మకం పోతుంది. అలాగే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వీళ్ల ఏలాంటి వైద్యం అందిస్తారో, వున్నది లేనట్లు, లేని జబ్బులకు వున్నట్లు వైద్యం ఇచ్చి రోగులు ప్రాణాలు సైతం తీస్తారేమే అన్న అనుమానం కూడా ప్రజల్లో రేకెత్తించే ప్రమాదం వుంది. అర్హులైన వారికి మళ్లీ దరఖాస్తు చేసుకోమని చెప్పుతున్న ఉన్నతాధికారులు, కనీసం అర్హులై నిస్సాహాయ స్థితిలో వున్న ఇలాంటి వికలాంగులను కార్యాలయాల చుట్టూ తిప్పుకోకుండా కనీసం వారి భౌతిక పరిస్థితిని చూసి తక్షణం పింఛన్లను పునరుద్ధరణ చేస్తే కనీసం పరువైన దక్కుతుందన్న అభిప్రాయాన్ని నగరవాసులు వ్యక్తం చేస్తున్నారు.



అనర్హులంటూ నోటీసులు చూపించి నగరపాలక సంస్థలో తిరుగుతుంటే ఈ అభాగ్యులను చూసిన ప్రజలు, అధికారులను ఛీదరించుకుని శాపనార్థాలు పెట్టడం కనిపించింది

# విద్యార్థుల ప్రతిభపై ప్రత్యేక దృష్టి సారించండి

-కేంద్రీయ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

-పాలసముద్రం వద్ద గల కేంద్రీయ విశ్వవిద్యాలయంలో...పేరెంట్స్, టీచర్స్ మీట్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్



విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ టిఎస్ చేతన్

**గోరంట్ల, ఆగస్టు 19 ప్రభాతవార్త**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అన్నారు. గోరంట్ల మండలంలోని పాలసముద్రం సమీపంలో గల మాదక ద్రవ్యాలు, కస్టమ్స్ మరియు పరోక్ష పన్నుల జాతీయ అకాడమీ ప్రాంగణంలో మంగళవారం ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో విద్యాలయ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బడ్జెట్, అడ్మిషన్లు, సిబ్బందికి జీతాలు, స్కూల్ ఆవరణలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రతి ఉపాధ్యాయుని ప్రధాన బాధ్యతన్నారు. సెప్టెంబర్ 2న జరగబోయే పరీక్షలకు ముందు అంటే రేపటి నుండి పేరెంట్ టీచర్స్ మీట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, పిటిఎం ద్వారా విద్యార్థుల చదువు స్థితిగతులు, విద్యార్థుల సిలబస్, మిగతా 4 లో...

# పరపతి పోరు..ప్రచార హోరు..!

- ఆదిపత్య పోరులో అభాసుపాలవుతున్న చట్టం - హడావుడితో నవ్వులపాలవుతున్న నాలుగో సింహం






పట్టణ సీఐకి సూచనలిస్తున్న ఏఎస్పీ రోహిత్ చౌదరి, తాడిపత్రి పట్టణ శివారుల్లో భారీగా మొహరించిన పోలీసులు

**తాడిపత్రి, ఆగస్టు 19, ప్రభాతవార్త:**

తాడిపత్రి నియోజకవర్గంలో అధికార, ప్రతిపక్ష నాయకులు ఒకరి పరపతి ఒకరు నిలుపుకోవడానికి పోటీపడుతున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా వారికి విస్తృత ప్రచారం జరుగుతోంది. అయితే వారిద్దరి మధ్య జరుగుతున్న ఆదిపత్య పోరులో చట్టం మాత్రం అభాసుపాలవుతోంది. గతం నుంచి వైరం ఉన్నప్పటికీ 2019 ఎన్నికల సంగ్రామం నుంచి జేసీ, కేతిరెడ్డి కుటుంబాల మధ్య తాడిపత్రి నియోజకవర్గం కేంద్రంగా అగ్గి మరింత రాజుకుంటూనే ఉంది. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఓటమి ఎరుగని జేసీ కుటుంబానికి మొట్టమొదటి సారిగా కేతిరెడ్డి పెద్దారెడ్డి 2019లో చెక్ పెట్టారు. అంతేగాక నియోజకవర్గంలో జేసీ కుటుంబ ఆదిపత్యానికి పెద్దారెడ్డి గండి కొట్టారు. బీఎస్-3, బీఎస్-4 వాహనాలకు సంబంధించి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యుల మీద కేసులు నమోదు చేసి జైలుకు పంపడం, ఆయన ప్రధాన అనుచరుడు ఎస్వీ రవీంద్రారెడ్డిని జిల్లా బహిష్కరణకు గురి చేయడం, వీటిపై న్యాయస్థానాలను, మానవ హక్కుల సంఘాన్ని ఆశ్రయించినప్పటికీ తాడిపత్రిలో ప్రవేశించడానికి పోలీసులు అప్పట్లో ససేమిరా అనడం, పెద్దారెడ్డి అనుచరులతో ఏకంగా తన ఇంట్లోకే ప్రవేశించడం వంటి సంఘటనల వెనుక అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఉన్నారనే ఆక్రోశం జేసీ ప్రభాకర్‌రెడ్డి మనసులో గూడు కట్టుకోందనే వాదనలు వినిపిస్తున్నాయి. చట్టాన్ని ప్రయోగించి తనతో పాటు తన కుమారుడు ప్రస్తుత ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డిని జైలుకు పంపడం జేసీ ప్రభాకర్‌రెడ్డి జీర్ణించుకోలేక పోతున్నారు. అయితే ఇదంతా చట్టం తన పని తాను చేయడంలో భాగంగా జరిగిందే తప్ప తన ప్రమేయం లేదని, తాను అప్పట్లో అలా అనుకుని ఉంటే తనకు ఇప్పటి పరిస్థితి వచ్చేది కాదని కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రకటిస్తుండటం గమనార్హం.

**:అధికారం మారింది..ఆదిపత్య పోరు పెరిగింది..!**

2024లో సాధారణ ఎన్నికలు జరిగిన రోజే ఇరువర్గాల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలు రాష్ట్ర స్థాయిలో సంచలనం రేపాయి.ఎన్నికల ఫలితాలు వచ్చేంత వరకు ఇరు వర్గాల వారిని పట్టణంలోకి అనుమతించేది లేదని పోలీసులు అప్పట్లో ఆంక్షలు విధించారు. ఫలితాలు వచ్చిన తరువాత జేసీ కుటుంబం తాడిపత్రిలో అడుగు పెట్టడం, కేతిరెడ్డి పెద్దారెడ్డిని, ఆయన కొడుకులను పట్టణంలోకి అడుగు పెట్టనివ్వక పోవడం ఆరంభమైంది. అప్పటి నుంచి 14 నెలలుగా తాడిపత్రిలోని తన ఇంటిలో అడుగు పెట్టాలని, తన ఆదిపత్యాన్ని నిలుపుకోవాలని కేతిరెడ్డి పెద్దారెడ్డి చేయని ప్రయత్నం లేదు. పోలీసు ఉన్నతాధికారుల చుట్టూ, న్యాయస్థానాల చుట్టూ తిరుగుతూ న్యాయ పోరాటం చేస్తున్నారు. మధ్యలో ఒకసారి తాడిపత్రిలోని తన ఇంటికి వచ్చినప్పటికీ శాంతి భద్రతల దృష్ట్యా అనుమతించేది లేదంటూ పోలీసులు పెద్దారెడ్డిని తాడిపత్రి నుంచి బయటికి పంపారు. పెద్దారెడ్డిని ఎట్టి పరిస్థితుల్లో తాడిపత్రిలోకి అనుమతించేది లేదని తరచూ ప్రభాకర్‌రెడ్డితో పాటు తమ మున్సిపల్ కౌన్సిలర్లతో కూడా మాధ్యమాల ద్వారా ప్రకటనలు ఇప్పిస్తుండటంతో పరిస్థితి తీవ్రత పెరుగుతూ వచ్చింది. పెద్దారెడ్డి జిల్లా ఎస్పీ, డీఐజీల వద్దకు పలుసార్లు తిరిగి చివరికి హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు పెద్దారెడ్డికి అనుకూలంగా ఆదేశాలు ఇచ్చినప్పటికీ శాంతి భద్రతలను సాకుగా చూపుతూ పోలీసులు ఆయనకు అనుమతివ్వలేదు. దీంతో పెద్దారెడ్డి పోలీసులపై హైకోర్టులో కోర్టు ధిక్కరణ కేసు వేయడం, దీనిపై స్పందిస్తూ ఈ నెల 18న పెద్దారెడ్డిని తాడిపత్రికి అనుమతించాల్సిందేనంటూ సింగిల్ జడ్జి బెంచి ఆదేశాలివ్వడం జరిగింది. ఇందుకు పోలీసులు కూడా అప్రమత్తమై దాదాపు 600 మంది పోలీసు బలగాలను మొహరించి పెద్దారెడ్డిని తాడిపత్రి తీసుకొని రావడానికి ప్రయత్నించారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వచ్చే ప్రయత్నం చేస్తున్నాడంటే చాలు ఎంత దూరంలో ఉన్నా ఉన్నఫలంగా మిగతా 4 లో...

# బోగస్ ఫించన్లు ఏరివేత...!

జిల్లాలో 9601 పీహెచ్ ఫించన్లు తొలిగింపు
రెండు రోజుల క్రితమే నోటీసులు జారీ
అప్పీలు అవకాశం కల్పించిన ప్రభుత్వం



**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త**

బోగస్ ఫించన్లు ఏరివేతకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా 40 శాతం కంటే వికలాంగ శాతం తక్కువగా ఉండటంతో వికలాంగులకు సంబంధించి జిల్లాలో 9601 ఫించన్లు తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ఫించన్ దారులకు నోటీసులు జారీ చేసింది. అందులో అర్హులుంటే ఆయా మండల ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు అప్పీలు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది.అనంతపురం జిల్లాలో వివిధ క్యాటగిరిలకు సంబంధించి 2,83,219 ఫించన్లు ఉన్నాయి. ప్రభుత్వం ప్రతి నెల 1వ తేదీ రూ.125.960 కోట్లు ఫించన్లు రూపంలో పంపిణీ చేస్తుంది. అయితే గత ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్దంగా ఫించన్లు మంజూరు చేశారని కూటమి ప్రభుత్వానికి ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో ప్రభుత్వం స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా బోగస్ ఫించన్లు ఏరివేతకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా మొదట విడతలో వికలాంగుల ఫించన్ల పరిశీలన ప్రక్రియను ప్రారంభించింది. 40 శాతం వికలాంగ శాతం తక్కువగా ఉన్న 9601 ఫించన్లు జిల్లాలో ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించి వారందరికి ఈనెల 14న నోటీసులు జారీ చేసింది. అందులో హెల్త్ ఫించన్స్ 326, డిజెబుల్ ఫించన్స్ 9275 మొత్తం 9601 ఫించన్లు బోగస్ ఉన్నాయి.

**అర్హులకు మరొక అవకాశం :**

వికలాంగుల ఫించన్లు తొలగిస్తున్నట్లు ప్రభుత్వం నుండి నోటీసులు అందుకున్న ఫించన్‌దారులకు ప్రభుత్వం మరొక అవకాశం కల్పించింది. పాత సదరం సర్టిఫికెట్ జిరాక్స్,ఆధార్ కార్డు జిరాక్స్, పెన్షన్ కోల్పోయిన నోటీస్, బియ్యం కార్డు జిరాక్స్‌తో సహా అప్పీలు దరఖాస్తులను ఆయా మండల ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు అందజేయాలి. ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు ఫలాన రోజు ఫలాన ఆసుపత్రికి వెళ్లి చెకప్ చేసుకోవాలని మరలా ఫించన్‌దారులకు నోటీసులు అందజేస్తారు. ఆ నోటీసు ప్రకారంగా డాక్టర్లు చెకప్ చేసిన మిగతా 4 లో...

02ATP27_02ATP27.qxd 19-08-2025 PM 10:37 Page 1



## పెద్దిరెడ్డిని కలిసిన వేణురెడ్డి

హిందూపురం టౌన్ ఆగస్టు 19 ప్రభాతవార్త



మాజీ మంత్రి పెద్దిరెడ్డితో వేణురెడ్డి

మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి అనంతపురం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డిని మంగళవారం తిరుపతిలో హిందూపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు వేణురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పెద్దిరెడ్డి 41 రోజులు అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకుని శబరిమల యాత్ర వెళుతున్న సందర్భంగా పెద్దిరెడ్డి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న వేణురెడ్డి, హిందూపురం నియోజకవర్గం ప్రతి ఒక్కరూ వైఎస్ఆర్సిపి కార్యకర్త ఏకధాటిపై నడవాలని, దీపిక నాయకత్వాన్ని మరింత బలోపేతం చేయాలని వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి సూచించినట్లు పెద్దిరెడ్డి తెలిపారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఫోటో గ్రాఫర్ల దినోత్సవం



తెలుగు తల్లి విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న డీఎస్పీ తదితరులు

హిందూపురం ఆగస్టు 19 ప్రభాతవార్త

ప్రపంచ ఫోటోగ్రాఫర్ల దినోత్సవం వేడుకలు హిందూపురంలో మంగళవారం హిందూపురం ఫోటోగ్రాఫర్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూపురం డిఎస్పి మహేష్ హాజరయ్యారు. మొదట పట్టణంలోని తెలుగు తల్లి కూడలి వద్ద ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి డిఎస్పి ఫోటోగ్రాఫర్లు నివాళులర్పించారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ యొక్క ప్రాముఖ్యతను, ఫోటో గ్రాఫర్ల కృషిని తెలియజేశారు.

## సత్యసాయి జిల్లా జట్టు విజయం

హిందూపురం టౌన్ ఆగస్టు 19 ప్రభాతవార్త



కప్ అందుకుంటున్న జిల్లా జట్టు

ఈనెల 16 17 తేదీలలో విశాఖపట్నంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీనియర్ పురుషుల ఫుట్బాల్ ఛాంపియన్షిప్ లో శ్రీ సత్యసాయి జిల్లా జట్టు విజయం సాధించినట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు జే.వి అనిల్ కుమార్ తెలిపారు. మొత్తం మూడు మ్యాచులు ఆడగా అన్ని మ్యాచ్లలో గెలిచి ఫైనల్ కీ సత్యసాయి జిల్లా జట్టు అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. భారీ వర్షం కారణంగా మ్యాచ్ జరిపించలేని క్రమంలో ఫైనల్ కి చేరిన ఈరోజేట్లను ఉమ్మడి విజేతలుగా ప్రకటించినట్లు ఆయన తెలిపారు. గత సంవత్సరం మన జిల్లా జట్టు విజేతగా నిలిచిందని ఇది రెండవ సంవత్సరం వరుసుగా విజయం సాధించినట్లు ఆయన తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా జట్టుకు కోచ్ గా మహమ్మద్ సలీం, మేనేజర్ గా ఈర్షద్ అలీ వివరించినట్లు ఆయన తెలిపారు.



డెస్కుల దృశ్యం

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 46 డెస్కులను వితరణ చేసిన ఎమ్మెల్యే

బ్రహ్మ సముద్రం ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్థానిక శాసన సభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు గారు విద్యార్థుల భవిష్యత్తును ప్రత్యేక దృష్టిలో పెట్టుకొని46 డే స్కుల ను వితరణ గావించారు మంగళ వారం పాఠశాలకు.లారీ లో పాఠశాలకు తరలించారు.

## రాంపురంలో అంగన్వాడి కేంద్రం భవనం మార్పు

### క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్వాడీ కేంద్రం సమస్యను పరిష్కరించిన ఐసీడీఎస్ అధికారులు

కంబదూరు, ఆగస్టు 19 ప్రభాతవార్త



ప్రత్యామ్నాయంగా ఏర్పాటుచేసిన భవనంలో అంగన్వాడి సెంటర్ నిర్వహిస్తున్న అధికారులు

కంబదూరు మండలం రాంపురం గ్రామంలో శిథిలావస్థ భవనంలో అంగన్వాడి నిర్వహణ అనే అంశంపై ఫోటోలు దిగారు వెళ్లారు అనే శీర్షిక ఈనెల 18వ తేదీన వార్త తెలుగు జాతీయ దినపత్రికలో ప్రచురితమైంది. ఈ



విద్యాభ్యాసం నేర్చుకుంటున్న చిన్నారుల దృశ్యం

కథనానికి కంబదూ రు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ పద్మావతి స్పందించి సమస్యను పరిష్క రించింది.ఈ మేరకు జిల్లా ఐసిడిఎస్ పిడీ నాగమణి , ప్రాజెక్ట్ సిడిపిఓ పద్మావతి ఆదేశాలతో ఇంచార్జ్ సూపర్వైజర్ సుశీలమ్మ మంగళవా రం రాంపురం గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటించి శిథిలావస్థ భవనంలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రం నిర్వహణ కార్యకలాపాలను ప్రత్యామ్నా యంగా స్థానిక సచివాలయంలోకి మార్చారు. దీంతో రాంపురంలోని అంగ న్వాడి కేంద్రం విషయంలో నెలకొన్న సమస్యను ఐసిడిఎస్ అధికారులు పరిష్కరించడంతో చిన్నారుల తల్లిదండ్రులు హర్ష వ్యక్తం చేశారు. ఈ సంద ర్భంగా చిన్నారులకు ఐసిడిఎస్ అధికారులు కాసేపు విద్యాబోధన చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి భవనానికి మరమ్మత్తుల పనులు పూర్తయ్యేం తవరకు సచివాలయంలో అంగన్వాడి కేంద్రం నిర్వహించబడుతుందని సిడిపిఓ వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెన్నప్ప , అంగన్వాడీ సిబ్బంది ,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మోసం చేయడమే చంద్రబాబు నైజం - తలారి రంగయ్య



కార్యక్రమంలో మాట్లాడుతున్న తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలోని పోలేపల్లి గ్రామంలో మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమానికి తలారి రంగయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా తలారి రంగయ్య ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం



కార్యక్రమానికి హాజరైన కార్యకర్తల నాయకులు

వైఫల్యాలు, ఎన్నికల హామీలను ఎలా విస్మరించారో క్యూఆర్ కోడ్ ద్వారా వివరించారు ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదన్నారు విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు. ఇలాఅన్ని వర్గాలను సైతం మోసపోయారన్నారు కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్ రెడ్డి, వైసీపీ జిల్లాఉపాధ్యక్షులు గంగాధరప్ప, వైసీపీ సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి ఎర్రంపల్లి కృష్ణమూర్తి, కళ్యాణదుర్గం, కంబదూరు మండలాల కన్వీనర్లు గోళ్ళసూరి కదిరిదేవరపల్లి హనుమంతు రాయుడు స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు

### మండల వ్యాప్తంగా 196 పెన్షన్లు తొలగింపుకు నోటీసులు ఇచ్చిన అధికారులు

కంబదూరు, ఆగస్టు 19, ప్రభాతవార్త



ఎంపీడీవో సూర్యనారాయణ

మండల వ్యాప్తంగా ఇంతవరకు వివిధ రకాల పింఛన్లు పొంది ,వివిధ కారణాలతో రద్దు అయిన్నట్లు నోటీసు పొందిన ఫించన్ దారులు ఉంటే , స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు అప్పీల్ చేసుకోవచ్చని ఎంపిడిఓ సూర్య నారాయణ మంగళవారం మీడియాకు తెలిపారు.అప్పీలు చేసుకునేవారు ఆధార్ కార్డు,పెన్షన్ రద్దైన నోటీసు , పాత ,కొత్త సదరం సర్టిఫికెట్ జత పరిచి సమర్పించాలని ఆయన తెలియజేశారు. మండల వ్యాప్తంగా చాలా ఏళ్లుగా పలు రకాల పింఛన్లు పొందుతున్న 196 మంది పింఛన్ల తొలగింపుకు అధికారులు నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. పింఛన్ పొందేందుకు అర్హత ఉన్నప్పటికీ కొంతమందికి అధికారులు నోటీసులు ఇచ్చారని పింఛన్ దారులు వాపోతున్నారు. అధికారులు న్యాయం చేయాలని పింఛన్ లబ్ధిదారులు వేడుకుంటున్నారు.

## రహదారులు జలమయం రాకపోకలకు ఆటంకం

డి.హిరెహాళ్ ఆగస్టు 19 ప్రభాతవార్త



చెర్లోపల్లిలో కురవ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి చిత్రం



వర్షం పడితే గ్రామంలో ఈ రహదారిపై ప్రజలు తిరగలేని దుస్థితి

గ్రామంలోని రహదారులన్నీ జలమయ్యమ య్యాయి ప్రజలు ఇళ్లలో నుండి బయటికి రాలేని దుస్థితి ఏర్పడింది పారిశుద్ధం పడకేసింది తమ దుస్థితిని ఎవరికి చెప్పుకోవాలని ప్రజలు లబోదిబోమంటున్నారు. వివరాల్లోకి వెళితే డి. హిరెహాళ్ మండలం చెర్లోపల్లి గ్రామంలో నివాసాల మధ్య రహదారులన్ని జలమయం కావడంతో జలాశయాలను తలపిస్తున్నాయి. వర్షపు నీటికి తోడు చెత్తాచెదారం పేరుకుని బురదమయం కావడంతో ప్రజలు ఇళ్లల్లో నుంచి రోడ్డు మీదికి రాలేని దుస్థితి నెలకొని వ్యవసాయపనులకు ఆటంకంగా మారిందని ఆ గ్రామ ప్రజలు లబోదిబో మంటున్నారు. తెలుగుదేశంకు పట్టున్న మా గ్రామాభివృద్ధికి అధికార పార్టీ స్థానిక నాయకులు చొరవ చూపకపోవడంతో ఈ మధ్యన కురుస్తున్న వర్షాలకు రహదారులపై వర్షపు నీరు నిలిచి మడుగుల్లా ఏర్పడటంతో తాము ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం తాము గ్రామంలో ఎదుర్కొంటున్న ఈ ఇబ్బందిని తమ ఎంపీటీసీ దృష్టికి తీసుకెళ్లామని, సర్పంచు తమ గ్రామంలోనే ఉన్న ప్రతిపక్ష పార్టీకి చెందిన వ్యక్తి కావడంతో అభివృద్ధికి ఆటంకం ఏర్పడిందని ప్రజలు తెలిపారు. తమ గ్రామంలో వెంటనే డ్రైనేజ్ వ్యవస్థను ఏర్పాటు చేసి రోడ్లపై వర్షపు నీరు నిలవకుండా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు విన్నవించారు.

## భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడాలి

### - మండల వ్యవసాయాధికారిని లీనా వసుంధర

గుంతకల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త

రైతులు భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడాలని మండల వ్యవసాయాధికారిని డి.లీనా వసుంధర సూచించారు. మంగళవారం మండలంలోని గుంతకల్లు, కసాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె రైతులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడితే అధిక పెట్టుబడులను తగ్గించుకోవచ్చున్నారు. అలాగే యాజమాన్య పద్ధతుల్లో పంటలు సాగు చేస్తే అధిక దిగుబడులు పొందవచ్చని పేర్కొన్నారు. ప్రధానంగా జీవన ఎరువులు అయిన ట్రైకోడర్మో, సుడోమోనస్, విశిడి వంటి ఎరువులను రైతులు విరివిగా వాడాలన్నారు. పంటల బీమా చెల్లింపునకు ప్రభుత్వం ఈనెల 31 వరకు గడువు పొడిగించిందన్నారు. బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతులు బీమా ప్రీమియంను చెల్లించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఓ కోరారు. ఈ కార్యక్రమంలో విఏఏ భార్గవి, ఎంపిఇఓ నాగరాజు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలు ఇస్తున్న వ్యవసాయాధికారిని లీనా వసుంధర

## నియోజకవర్గంలోని అన్ని చెరువులను కృష్ణా జలాలతో నింపండి

### ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త



ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి( ఫైల్ ఫోటో)

వర్షాకాలం లో వీలైనంత ఎక్కువగా హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవహించే కృష్ణా జలాలతో అన్ని చెరువులను నింపే విధంగా చర్యలు తీసుకోవాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఇరిగేషన్ అధికారులకు, సాగునీటి సంఘం అధ్యక్షులకు సూచించారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పుట్టపర్తి ఇరిగేషన్ అధికారులు సాగునీటి సంఘం అధ్యక్షులతో నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ఈ వర్షాకాలపు సీజన్లో అన్ని చెరువుగట్లను పటిష్టం చేసుకోవాలని సూచించారు, అంతేకాకుండా గట్లు మరమ్మత్తులు చేపట్టి హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవహించే కృష్ణా జలాలను వీలైనంత ఎక్కువగా చెరువులను నీటితో నింపాలన్నారు. చిత్రావతి నది పరివాహక ప్రాంతాల్లో ఆక్రమించిన అక్రమ కట్టడాలను హైకోర్టు ఉత్తర్వులు మేరకు పూర్తిగా తొలగించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. బాబా జయంతోత్సవాలకు చిత్రావతి సుందరీకరణ పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు గంగాధర్ ,జమున భాయ్,సుధాకర్ రాజు, పుట్టపర్తి, బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల సాగునీటి సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆర్ఎస్కెల ద్వారా యూరియా పంపిణీ

లేపాక్షి, ఆగస్టు 19 ప్రభాతవార్త



రైతులకు యూరియా అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి మండలంలోని రైతు సేవా కేంద్రాల ద్వారా 88 టన్నుల యూరియాను రైతులకు పంపిణీ చేసినట్లు ఏఓ శ్రీలత తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన లేపాక్షి వ్యవసాయశాఖ కార్యాలయంలో యూరియాను పిఏసిఎస్ అధ్యక్షులు నరసింహులు, కన్వీనర్ అభిలాష్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమైనంత యూరియాను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆర్ఎస్కెల ద్వారా ప్రభుత్వానికి ఇండెంట్ పెట్టడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## లేపాక్షిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం



ఫోటోగ్రఫీ దినోత్సవంలో పాల్గొన్న ఫోటోగ్రాఫర్లు

లేపాక్షి, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని ఆర్జిహెచ్ ఫంక్షన్ హాల్లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటో సృష్టికర్త లూయిస్ ధాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు మహేష్ ఆధ్వర్యంలో లేపాక్షి ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు ఫోటోగ్రాఫర్లు సమస్యలపై చర్చించారు. ఐకమత్యంగా వున్నప్పుడే ఫోటోగ్రాఫర్ల అభివృద్ధి సాధ్యమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ, ఫోటోగ్రాఫర్స్ సందీప్, నాగరాజు, అజయ్, రాజారెడ్డి, ఉమేష్, నాగరాజు, శివానంద, అశ్వర్థ, రాకేష్, లేపాక్షి మండల ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో కార్డన్ సెర్చ్

లేపాక్షి, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండలంలోని కల్లూరు గ్రామంలో హిందూపురం రూరల్ సిఐ జనార్ధన్, ఎస్ఐ నరేంద్ర ఆధ్వర్యంలో పోలీసులు మంగళవారం కార్టన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గతంలో కర్ణాటక మద్యం అమ్మిన వారి ఇళ్ళను సోదా చేశారు. రౌడీషీటర్లను, ప్రజలకు ఇబ్బంది కలిగించే వారిని పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి తగాదాలు లేకుండా ప్రశాంత జీవనం కొనసాగించాలన్నారు. సమస్యలు ఏవైనా వుంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. భూతగాదాలను కూడా పెద్దమనుషుల సమక్షంలో పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. గ్రామంలో ప్రధాన కూడళ్లలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులకు పెన్షన్స్ ఇవ్వండి..!

ధర్మవరం రూరల్ ఆగస్టు 19 ప్రభాతవార్త



ఆర్డీవోకి వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నాయకులు

ధర్మవరం డివిజన్ పరిధిలోని అర్హులైన దివ్యాంగులకు పెన్షన్ ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో రెవిన్యూ డివిజనల్ అధికారి మహేష్ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జెవి రమణ, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎస్ హెచ్ భాష, మాట్లాడుతూ ధర్మవరం డివిజన్ పరిధిలో అనేకమంది దివ్యాంగులకు అనర్హులుగా ప్రకటిస్తూ వారికి వస్తున్న పెన్షన్ కోత విధించి ప్రభుత్వం వారి కడుపుకోవటం సరైన నిర్ణయం కాదని తెలిపారు. అర్హులైన దివ్యాంగులను రాజకీయ పార్టీలతో ముడిపెట్టి వారు పొందుతున్న ఉపాధి పెన్షన్స్ సౌకర్యాన్ని రద్దు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని అటువంటి దుర్మార్గమైన చర్యలు కాకుండా అర్హులైన దివ్యాంగులను గుర్తించడానికి అధికారులచే వారికి గతంలో ఉన్న సర్టిఫికెట్లను వెరిఫై చేసి అర్హులకు అన్యాయం జరగకుండా చూడాలని, అదేవిధంగా వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచుకోవడానికి బ్యాంకులో ఎటువంటి షూరిటీ లేకుండా రుణాలు ఇవ్వాలని, ఉపాధికి అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వానికి ఆర్డిఓ ద్వారా విన్నవించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంగం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తల కదిరప్ప సిఐటియు నాయకులు ఎల్ ఆదినారాయణ చేనేత కార్మిక సంఘం నాయకులు వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు

## వర్షంలో కూడా సాగిన అన్నదాత సుఖీభవ భారీ ట్రాక్టర్లతో ర్యాలీ



భారీ ర్యాలీతో తరలివచ్చిన ఎమ్మెల్యే కాలు..

కనేకల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా చేపట్టినటువంటి సూపర్ సిక్స్ హామీల్లో ఒకటి అయినా అన్నదాత సుఖీభవను కూటమి ప్రభుత్వం అన్నదాత రైతుల ఖాతాలోకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ నగదును అందజేస్తున్నామని మండలంలో ప్రభుత్వ వైపు ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అన్నారు. కనేకల్లో అన్నదాత సుఖీభవ సూపర్ సక్సెస్ సందర్భంగా 300 ట్రాక్టర్ ర్యాలీని మంగళవారం నిర్వహించారు. స్థానిక సాయిబాబా గుడి వద్ద నుండి స్థానిక కిందిగేరి వరకు కొన్ని వందల ట్రాక్టర్లతో కాలువ శ్రీనివాసులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు, రాయదుర్గం నియోజకవర్గం అన్నదాత సుఖీభవ కింద సుమారు 30 కోట్లు రాగా కనేకల్ మండలానికి ఒక్కటే 7 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలోకి జమ చేసామని తెలిపారు. అంతేకాకుండా ఆ రైతులకు ఏ కష్టం వచ్చినా కూడా ముందుండి ఆ సమస్యకు పరిష్కారాన్ని చూపుతానని తెలిపారు, గతంలో కనేకల్ శ్రీ చైతన్య శ్వర వడియారు చెరువుకు నీళ్ల రావాలంటే చాలా ఇబ్బందికరంగా ఉండేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తుంగభద్ర డ్యాం అధికారులతో మాట్లాడి సకాలంలోనే మంచి నీటిని కనేకల్ బడియా చెరువుకు తెప్పించామని తెలిపారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలలో ప్రస్తుతం నాలుగు హామీలు అమలులో ఉన్నాయని తల్లికి వందనం ఉచిత గ్యాస్ ఉచిత బస్సు ప్రయాణం,అన్నదాతా సుఖీభవ కింద సంవత్సరానికి 20వేల రూపాయలను అందజేస్తున్నామని తెలిపారు. సూపర్ సిక్స్ లోని భాగంగా నాలుగు పనులు పూర్తి చేశామని ఇంకా రెండు మిగిలి ఉన్నాయి అని తొందరలో యువతకు ఇచ్చిన మాటను కూడా నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే కాలు శ్రీనివాసులు తెలిపారు,ఈ కార్యక్రమంలో సొసైటీ బ్యాంకు అధ్యక్షులు కందూరు చంద్రశేఖర్ గుప్తా. రూరల్ బ్యాంక్ అధ్యక్షులు వాల్మీకి నాగార్జున. క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు కన్వీనర్ లాలెప్ప మార్కెట్ యార్డ్ సభ్యులు చాంద్ భాష తెలుగుదేశం కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## గుత్తి మండలంలో 530 పింఛన్ల రద్దు

### - ఎంపిడిఓ ప్రభాకర్నాయక్

గుత్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త



ఎంపిడిఓ ప్రభాకర్నాయక్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి మండలం గ్రామీణ ప్రాంతాల్లో అర్హతలేని 530 మంది పెన్షన్లను ప్రభుత్వం తొలగించిందని ఎంపిడిఓ ప్రభాకర్నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత వున్న వారు తమ ధృవీకరణ పత్రాలతో ఈ నెల 29లోగా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా వికలాంగులు, బెడ్పై లేవలేని వారికి రీ వెరిఫికేషన్ వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి ఖచ్చితంగా పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 137 పెన్షన్లు రద్దయ్యాయని సంబంధిత అధికారులు తెలిపారు. అదేవిధంగా మరో 17 పెన్షన్లను ఇతర విభాగాలకు మార్పు చేశారని సంబంధిత కార్యాలయ వర్గాలు తెలిపాయి.

## మద్యం బార్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

### -ఎక్సైజ్ సిఐ ఉమాదేవి

గుత్తి, ఆగస్టు 19 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీకి సంబంధించి ఒక మద్యం బార్ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు ఎక్సైజ్ సిఐ ఉమాదేవి తెలిపారు. బార్ కాలపరిమితి మూడేళ్లు వుంటుందని సెప్టెంబర్ 1 నుండి 2028 అక్టోబర్ 31వతేదీ వరకు గడువు వుంటుందన్నారు. 35 లక్షల లైసెన్స్ ఫీజు ఆరు విడతలుగా చెల్లించాల్సి వుంటుందన్నారు. ఒక్కో అప్లికేషన్కు 5 లక్షలు నాన్ రీఫండబుల్ రుసుముతో పాటు ప్రాసెసింగ్ ఫీజు 10 వేలు చెల్లించాల్సి వుంటుందన్నారు. కనీసం నాలుగు అప్లికేషన్లు రావాలన్నారు. అప్లికేషన్ దాఖలుకు చివరి తేదీ ఈ నెల 26 సాయంత్రం 5 గంటల వరకు వుంటుందన్నారు. ఈ నెల 28వతేదీన అనంతపురంలోని జిల్లా పరిషత్ సమావేశ భవనంలో డ్రా తీయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల వారు ఆన్లైన్లో గాని, ఆఫ్లైన్లో గాని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అప్లికేషన్లు అనంతపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయంలో అందచేయాలన్నారు. మరిన్ని వివరాలకు గుత్తి ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ను సంప్రదించాలన్నారు. బార్ పనివేళలు ఉదయం 10 నుండి అర్ధరాత్రి 12 వరకు నిర్వహించుకోవచ్చని ఎక్సైజ్ సిఐ తెలిపారు.

## ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీలకు పౌష్టికాహారం.



గర్భిణీ స్త్రీలకు భోజనాలు వడ్డిస్తున్న దృశ్యం

రొద్దం. ఆగస్టు 19 ప్రభాతవార్త.

ప్రతి నెల మూడో వారంలో మండల కేంద్రమైన రొద్దం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షల కోసం వచ్చే గర్భిణి స్త్రీల ఆకలి తీరుస్తు ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ పేదవారికి వెన్ను దన్నుగా నిలుస్తూ ఉంది బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు రెండు సంవత్సరాల తొమ్మిది నెలల నుండి వైద్య పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే వారందరికీ మంచి పౌష్టికాహారం అందిస్తున్నారు ఈ సందర్భంగా వైద్యుడు సోమశేఖర్ వైద్య పరీక్షలకు వచ్చే గర్భిణీ స్త్రీలు రోగులు మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మాందరి శ్రేయస్సు కోరి ఇంతకాలంగా ఇలాంటి మంచి కార్యక్రమం ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టడం చాలా ఆనందంగా ఉందని కొనియాడడం జరిగింది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మెంబర్ క్రిష్టప్ప మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తిరుపాల్ నాయుడు డీలర్ల సంఘం అధ్యక్షుడు సిద్దన్న నంజుండ హనుమంత రాయుడు నాగార్జున మరియు ఆశ వర్కర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 21న వాహనాల బహిరంగ వేలం

గుంతకల్లు, ఆగస్టు 19 ప్రభాతవార్త

పలు నేరాల్లో పట్టుబడిన వాహనాలకు ఈ నెల 21వతేదీ గురువారం ఉదయం 10.30 గంటలకు స్థానిక ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ ఆవరణంలో జిల్లా ఎక్సైజ్ అధికారి సమక్షంలో బహిరంగవేలం నిర్వహించనున్నట్లు సిఐ శివసాగర్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ఆధార్, పాన్ కార్డులు జిరాక్స్తో పాటు 3 వేల రూపాయలను అదే రోజు స్టేషన్లో డిపాజిట్ చెల్లించి ఎంట్రీ పాసు పొందాలన్నారు. వాహనాలు దక్కించుకున్న వారు డబ్బుతో పాటు 18 శాతం జిఎస్టి చెల్లించి వాహనాలు సొంతం చేసుకోవాలని ఆయన సూచించారు.

## బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మాదకద్రవ్యాల అవగాహన



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

బాలాజీ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో నేషనల్ సర్వీస్ స్కీమ్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈగిల్ క్లబ్ సబ్ ఇన్స్పెక్టర్ హనుమంత్ ముఖ్య అతిథిగా హాజరై, మాదక ద్రవ్యాల వాడకంతో కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్పరిణామాలను విద్యార్థులకు వివరించారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవన శైలిని అవలంబించాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ. .విద్యార్థులు సమాజంలో అవగాహన కల్పించే మార్గదర్శకులు కావాలి, నిషేధిత పదార్థాల వాడకాన్ని అరికట్టడంలో ఎన్ఎస్ ఎస్ వాలంటీర్లు ముందుండాలి అని విద్యార్థులను ప్రేరేపించారు. ఈ సందర్భ ంగా కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మాట్లాడుతూ.. మాదకద్ర వ్యాలు దేశ భవిష్యత్తును నాశనం చేస్తాయి. యువత శక్తిని దేశాభివృద్ధికి వినియోగించాలి. విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర చుకుని, ఇతరులకు కూడా మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డి.వెంకట నారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా సమాజానికి దగ్గరగా అనే ప్రతిజ్ఞ చేశారు.

## తెలుగు జవాన్ మురళీనాయక్‌పై సినిమా



తెలుగు వీర జవాన్ మురళీనాయక్ (ఫైల్‌ఫోటో)

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన ఆపరేషన్ సింధూర్‌లో తెలుగు జవాన్ మురళీ నాయక్ (22) వీర మరణం పొందిన జీవిత కథ విషయం తెలిసిందే. అయితే, వీర జవాన్ ఇప్పుడు సిని మాగా రానుంది. ఈ మేరకు అధికారికంగా ప్రకటి ంచారు. బిగ్ బాస్ ఫేమ్ గౌతమ్ కృష్ణ ఈ చిత్రంలో టైటిల్ పాత్ర పోషిస్తున్నారు. పాన్ ఇండియా రేంజలో ఈ చిత్రాన్ని తెరకెక్కి స్తున్నట్లు నిర్మాత కె.సురేశ్ బాబు తెలిపారు. ఈ సినిమా ప్రకటన సందర్భంగా గౌతమ్ కృష్ణ పలు వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ మన దేశ చరిత్రలో ఎప్పటికీ గుర్తుండిపోయే ఒక ముఖ్య అధ్యాయమని అన్నారు. దేశ ప్రజల కోసం వీరమరణం పొందిన మురళీ నాయక్ కథను ఈ ప్రపంచానికి చెప్పాలని అందరూ తెలుసుకోవాలని ఈ చిత్రం తీస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ సినిమా నిర్మించేందుకు మురళీ నాయక్ తల్లిదండ్రుల అనుమతి తీసుకున్నట్లు తెలు స్తోంది. తాజాగా జరిగిన ఈ కార్యక్రమంలో మురళీ నాయక్ తల్లిదండ్రులు ముదావత్ శ్రీరామ్ నాయక్, జ్యోతిబాయి పాల్గొన్నారు. శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలోని గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన మురళీ ఆపరేషన్ సిందూర్ సందర్భంగా నియంత్రణ రేఖ వద్ద పని చేస్తూ మరణించారు.

## ఉత్తమ అవార్డు పొందిన అధికారులను సత్కరించిన తెదేపా నాయకులు



ఉత్తమ అవార్డు పొందిన అధికారులను సత్కరిస్తున్న తెదేపా నాయకులు

ఆత్మకూరు, ఆగష్టు 19 ప్రభాతవార్త

ఆత్మకూరు మండల తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న బాలమ్మ, యంపిడిఓ కార్యాలయంలో పనిచేస్తు న్న ఏవో నాగక్రిష్టయ్య స్వాతంత్ర్య దినోత్సవం రోజు ఉత్తమ సేవ అవార్డును జిల్లా అధికారుల నుంచి పొందారు.ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు పొందిన అధికారులను మంగళవారం హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి ఆధ్వర్యంలో తెదేపా నాయకులు పూలమాలలు,శాలవాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం అధికారులు ప్రజలకు అందిస్తున్న సేవలు ను,వారి పనితీరును కొనియాడారు,ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ బిసి సెల్ నాయకుడు కందుల ఓబుళపతి,మాజీ మండల బిసి సెల్ ఉపాధ్య క్షుడు మంద అక్కులప్ప,రామదాసు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్డీటీను కాపాడుకోవడం మనందరి బాధ్యత

### - ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరణ కోసం ర్యాలీ చేసిన మండల ప్రజలు



ఆర్డీటీ ఎఫ్‌సీఆర్ఏ పునరుద్ధరించాలని ర్యాలీ నిర్వహిస్తున్న మండల ప్రజలు

ఆత్మకూరు, ఆగష్టు 19 ప్రభాతవార్త

పేద ప్రజలకు సేవ చేస్తున్న ఆర్డీటీకు ఎఫ్‌సీఆర్ఏ కేంద్ర ప్రభుత్వం పునరు ద్ధరించాలని కోరుతూ మంగళవారం మండల ప్రజలు,సిపిఐ పార్టీ నాయకులు కనకదాస కళ్యాణ మండపం నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి డిప్యూటి తహశీల్దార్ బాలమ్మకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పలువురు వ్యక్తులు మాట్లాడుతూ నిరంతరం పేద బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడుతున్న ఆర్డీటీ సంస్థను కాపాడు కోవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు.ఆర్డీటీ సేవలు ఆగిపోతే పేద ప్రజలు చాలా నష్టపోవాల్సి వస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి ఎఫ్‌సీఆర్ఏను పునరుద్ధరణ చేసే వరకు మనందరం పోరాటాలు చేయవలచి ఉంటుం దన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీటీ పరిరక్షణ జేఏసీ సభ్యులు వన్నూరప ్ప, ముట్టాల నరసింహులు,వెంటేసులు,ఓబి ట్రైలర్,తిక్కస్వామి,శేఖర్ ,పెద్దన్న, కరుణకుమారి,సిపిఐ నాయకులు రామకృష్ణ,ముట్టాల, పి,యాలేరు, కొత్తపల్లి, సిద్దరాంపురం,తోపుదుర్తి,వడ్డిపల్లి,తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ముసలమ్మ ఆలయ స్థలాన్ని పరిశీలించిన తాసిల్దార్



ముసలమ్మ తల్లి స్థలాన్ని పరిశీలిస్తున్న తహసిల్దార్

బుక్కరాయసముద్రం ఆగస్టు 19 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీ పరిధిలోని అత్యంత వివాదస్పదమైన ముసలమ్మ దేవాలయం స్థలాన్ని మంగళవారం తాసిల్దార్ శ్రీధర్ మూర్తి సర్వేయర్ ప్రతాపరెడ్డి పరిశీలించారు. దేవాలయానికి సంబంధించిన స్థలానికి అనంతపురానికి చెందిన ఒక వ్యక్తి 25 సెంట్లు తన పేరుతో ఆన్లైన్లో ఎక్కించుకోవడం తో వివాదం చెలరేగింది. అయితే ఆ వ్యక్తి స్థలం దగ్గరికి రాకుండానే అధికారులతో మాత్రమే ముందుండి పంపడం విశేషం ఈ స్థలము ఎక్కడ ఉందనే విషయంపై తాసిల్దార్ ఆలయ వద్దకు వచ్చి పరిశీలించారు. 25 సెంట్లు విస్తీర్ణంలో సగము స్థలము అనంతపురం తాడిపత్రి 4 వరసల రహదారి విస్తరణలో పోయిందని మిగిలిన సగం స్థలం మాత్రమే ఇక్కడ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ స్థలం కూడా ముసలమ్మ దేవాలయం ఆలయ పరిధిలోనే ఉన్నట్లు అధికారులు నిర్ధారించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సుశీలమ్మ సూర్యనారాయణ రెడ్డి గ్రామస్తులు రవీంద్ర నందినేని మల్లికార్జున రామకృష్ణ పురుషోత్తం కాలవ నారాయణస్వామి భయపరెడ్డి లక్ష్మీనారాయణ తదితరులు మాట్లాడుతూ 400 ఏళ్ల నుంచి ఈ స్థలం అమ్మవారి దేవాలయం ఆధీనంలోనే ఉందని ఇక్కడ ప్రతి శుక్రవారం అన్నదానాలు నిర్వహిస్తున్నారని గతంలో ఇక్కడే కోనేరు కూడా ఉండేదని తాసిల్దార్ కు వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో దేవాలయ స్థలాన్ని ఆక్రమణలకు కట్టబెట్టవద్దని రెవెన్యూ అధికారులను కోరారు. అనంతరం తాసిల్దార్ శ్రీధర్ మూర్తి మాట్లాడుతూ భక్తుల మనోభావాలను తాము గౌరవిస్తామని అయితే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థలాన్ని పరిశీలించడానికి వచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీ ముసలమ్మ తల్లి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రెండు వేర్వేరు ప్రాంతాలలో బియ్యం నిల్వ, అక్రమ రవాణా పై విజిలెన్స్ అధికారుల ఆకస్మిక దాడులు



పీడీఎస్ బియ్యం పట్టుకున్న విజిలెన్స్ అధికారులు

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 19 ప్రభాతవా అనంతపురము ఉమ్మడి జిల్లా ప్రాంతీయ నిఘా అధికారి శ్రీ.శి.గి.తి. ప్రసాద్ ఆదేశాల మేరకు మంగళవారం మంగళవారం రెవిన్యూ అధికారులతో కలసి విజిలెన్స్ అధికారులు అనంతపురము జిల్లా లోని రెండు వేరు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి మొత్తం 41 క్వింటాళ్ళ (87 బస్తాల) శిదీళీ బియ్యమును మరియు రెండు ఆటోలను సీజ్ చేయడం జరిగిందన్నారు. అనంతపురము జిల్లా మరియు రూరల్ మండలంలోని పాముదాయి గ్రామంలో బలిజ రామకృష్ణకు చెందిన ఒక రేకుల షెడ్డునందు అక్రమంగా నిల్వ ఉంచిన 34 క్వింటాళ్ళ (73 బస్తాల) స్టోర్ (శిదీళీ) బియ్యాన్ని మరియు తిశి02గిబీ0096 నెంబర్ గల తిశిని ఆటోను జప్తు చేసి రెవెన్యూ అధికారి అయిన ది.ళీ.దీ.గి. స్వాధీనపరచడమైనది.

తదుపరి నిందితులైన బి. మాధవి (బియ్యం వ్యాపారి); 2) షేక్ షామీర్ మరియు 3) సాకే రామయ్య (పారిపోయిన వ్యక్తి ఆటో యజ మాని) లపై గ్ర్ట్.7(1) ని.ది. త్మి. 1955 ప్రకారం స్థానిక పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయించడమైనది. అనంతపురము జిల్లా, బుక్కరాయసముద్రం మండలం, రొటరీపురం క్రాస్ వద్ద వాహన తనిఖీ యందు అక్రమ రవాణా చేయుచున్న 7.00 క్వింటాళ్ళ (14 బస్తాల) స్టోరు బియ్యంను మరియు తిశి02గిది3099 నెంబర్ గల తిశిని ఆటోరిక్షా సీజ్ చేసి స్థానిక రెవిన్యూ అధికారి అయిన ది.ళీ.దీ.గి. కి స్వాధీన పరచడమైనది. తదుపరి నింది తులైన సత్రశాల తరుణ్ తేజ (బియ్యం వ్యాపారి); ఆటో డ్రైవరు చాకలి నాగేంద్ర; మరి యు సహాయకారి కంసల వేణు గోపాల్ లపై గ్ర్ట్.7(1) ని.ది. త్మి. 1955 ప్రకారం స్థానిక పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేయిం చడమైనది. ప్రభుత్వం ద్వారా ప్రజలకు పంపిణీ చేసే రేషన్ బియ్యంను అక్రమంగా సేకరిం చడం, నిల్వ ఉంచడం, ఇతర ప్రదేశాలకు తరలించి వ్యాపారం చేసే వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోన బడతాయని శిజు నివీ శ్రీ.శి.గి.తి. ప్రసాద్ హెచ్చరించారు. శీఃలు: జి. గోపాలుడు , ఎస్. నరేంద్ర భూపతి; దీదిగివీ: బి. సురేష్ కుమార్; దిళీదీగిలు: బి. మహబూబ్ బాష, అనంతపురము రూరల్ మండలంలోని సి. జ్యోతి, బుక్కరాయసముద్రం , శ్రీ ఎం. హనుమ ంతు, జు.శి.వీ., పాముదాయి గ్రామం మరియు విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గణిత శాస్త్రం పై అవగాహన

### - గణిత శాస్త్రం సులభంగా ఎలా అర్థం చేసుకోవాలని క్లాసు బోధించిన ప్రొఫెసర్ లెనిన్ బాబు



గణిత శాస్త్రంపై సులభతరంను వివరిస్తున్న ప్రొఫెసర్ లెనిన్ బాబు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనంతపురం పట్టణంలోని కెఎస్ఆర్ బాలికల పాఠశాలలో 9, 10 తరగతిలో విద్యార్థులకు గణిత పాఠ్యాంశాలు సులభంగా ఎలా అర్థం చేసుకోవాలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భ ంగా పాఠ్యాంశాలను బోధించడానికి ప్రొఫెసర్ లెనిన్ బాబు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ లెనిన్ బాబు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతురు పరమేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం విద్యార్థులకు గణిత శాస్త్రం ఓ పెద్ద అగాధంగా ఉందని అన్నారు. గణిత శాస్త్రము అర్థం చేసుకుంటే సులువుగా పదవ తరగతి పరీక్షలు మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావచ్చని అన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో ప్రభుత్వం నిర్వహించబోయే ప్రభుత్వ పోటీ పరీక్షల్లో ఉద్యోగం సులభంగా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకరి ంచినటువంటి పాఠశాల యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు తరిమలగిరి, జిల్లా నాయకులు విజయ్, ఉపాధ్యాయులు నాగరాజు, పద్మజ, కవిత, అమరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న గ్రామ సర్పంచ్

బుక్కరాయసముద్రం, ఆగష్టు 19 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిధిలోని పసులూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను 2025 సంవ త్సరంలో జరిగిన సాధారణ బదిలీలపై వెళ్లడంతో ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యా యులు నారాయణరెడ్డి, జ్యోతి శ్రీ వారిని గ్రామ సర్పంచ్ కల్పనారెడ్డి, చిన్నపరెడ్డి తోటి ఉపాధ్యాయులు మల్లయ్య, అమీషా బేగం, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఘనంగా సన్మా నించారు. ఉపాధ్యాయులకు శాలవాలతో పూలహారాలతో బొకేలతో ఘనంగా సత్కరించారు.

## నేడు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ప్రారంభం

### అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 19 ప్రభాతవార్త

నేడు రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్‌ను ప్రారంభించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు వెంటనే పూర్తి అయ్యాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ . మంగళవారం రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్న అనంతపురం నగరంలోని జేఎన్టీయూ అడ్మిన్ బిల్డింగ్ లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రతన్ టా టా ఇన్నోవేషన్ సెంటర్ ను అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించడం జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం 10:30 గంటలకు రాష్ట్ర ముఖ్య మంత్రి వర్చువల్ విధానంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, ఆర్డీఓ కేశవ నాయు డు, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదే వి, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, జిల్లా పరిశ్రమల శాఖ ఏడి రాజ శేఖర్ రెడ్డి, నగర పాలక సంస్థ ఎస్ఈ చంద్రశేఖర్, ఆర్.అండ్.బి జెఈ బాల కాటమయ్య, ఎస్కే యూనివర్సిటీ అధికారి చంద్రమోళి, తదితరులు పాల్గొన్నారు.

## సోదరి జ్ఞాపకార్థంగా ప్యూరిఫైడ్ మిషన్ వితరణ



ప్యూరిఫైయర్ మిషన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

నార్పల ఆగస్టు 19, ప్రభాతవార్త నార్పల మండలం కేంద్రంలోని దుర్గం గ్రామం సర్పంచ్ సాకే రామాంజనేయులు సోదరి సాకే మాధవి దేవి రోడ్డు ప్రమాదంలో మరణించినందున తన సోదరీ జ్ఞాపకార్థం దుర్గం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న పిల్లలకు సురక్షిత త్రాగునీరు తో ఇబ్బంది పడుతుంటే తన సొంత ఖర్చులతో తన సోదరి జ్ఞాపకార్థము పాఠశాలకు ఆర్వో ప్యూరిఫైయర్ 25లి సామర్థం గల మిషన్ ను పాఠశాలకు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మండల విద్యాధికారులు కిష్టయ్య, నారపరెడ్డి హాజరై ప్యూరిఫై మిషన్ ను మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు. వెంకటేశ్వర్లు, రమేష్ రెడ్డి, సంజీవ రాయుడు, గ్రామస్తులు రామ్మోహన్ రెడ్డి, రామాంజనేయులు, కిరణ్ కుమార్, మారన్న,రాము, పెద్దక్క, తదితరులు పాల్గొన్నారు.

## చైన్ సాగర్లను అరెస్ట్ చేసిన మూడో పట్టణ పోలీసులు



చైన్ స్నాకర్లను అరెస్ట్ చేసిన మూడో పట్టణ పోలీసులు

అనంతపురం కలెక్టరేట్, ఆగస్టు 19 ప్రభాతవార్త

అనంతపురము జిల్లా శీశి ఆదేశముల పై, అనంతపురము శీదిశివీ .శ్రీనివాసరావు పర్యవేక్షణలో అనంతపురము మూడవ పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్, రీ. శాంతిలాల్ చైన్ స్నాచింగ్ దొంగతనాలు చేసిన దొంగల గురించి రాబడిన సమాచారము మేరకు అనంతపురము మూడవ పట్టణ సబ్‌ఇన్స్పెక్టర్ ది.వెంకటేశ్వర్లు సిబ్బంది సహాయంతో అనంతపురము టౌన్ లోని తిశిళీగిది బస్‌స్టాండ్ వద్ద ముద్దాయిలని పట్టుకొని వారి వద్ద నుండి చోరీ కాబడిన బంగారు చైను, తాళిబొట్టు, లక్ష్మికాసును రికవరీ చేసి అరెస్టు చేసామని చెప్పారు .దొంగతనానికి పాల్పడిన సత్యసాయి జిల్లా నల్ల మడ మండలానికి చెందిన ఖమ్మం నాగార్జున, బోనాల వరప్రసాద్, విలాస వంతమైన అలవాట్లకు పాల్పడిన దొంగతనాలు చేస్తూ దళిత చేస్తున్నారని పోలీసులు చెప్పారు.

## ప్రతి రైతు వేసిన పంటను నమోదు చేసుకోండి ! వ్యవసాయ అధికారి !

రాప్తాడు, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని గొందిరెడ్డిపల్లి మరియు బొమ్మెపర్తి రైతు సేవా కేంద్రాలలో మంగళవారం పొలం పిలుస్తోంది. కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ..రైతులకు అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అన్నదాత సుఖీభవ సంబంధించి గ్రీవెన్స్ ఏమన్నా ఉన్నట్లు అయితే ఆర్.ఎస్.కె కేంద్రాల్లో గ్రీవెన్స్ నమోదు చేయించుకోవాలని చివరి తేదీ 20.08.2025 అని తెలిపారు. అదేవిధంగా కౌలు చేసే రైతులు కౌలు కార్డులు చేయించుకోవాలని తెలియచేశారు. ప్రతి రైతు వేసిన పంటను నమోదు చేయించుకోవాలి అని, అలాగే ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కృష్ణ చైతన్య, ఏఈఓలు రంజిత, సుజిత, రైతు సేవా కేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్స్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన తహశీల్దారు శేషారెడ్డి





రికార్డులను పరిశీలిస్తున్న తహశీల్దారు శేషారెడ్డి





యూరియా నిలవలను తనిఖీ చేస్తున్న అధికారులు

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామంలో ఉన్న స్వర్ణభూమి ఫెర్టిలైజర్స్ లోలూరు క్రాస్‌లో ఉన్న భాస్కర్ ఫెర్టిలైజర్స్ ఎరువుల కర్మాగారాలను మంగళవారం జిల్లా కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు శింగనమల మండల తహశీల్దారు శేషారెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్, డిప్యూటీ తహశీల్దారు పోలీసులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కర్మాగారంలో ఉన్న యూరియా నిల్వలను, రికార్డులను పరిశీలించారు.

## వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఆలూరు సాంబశివారెడ్డి



నూతన వధువరులను ఆశీర్వదిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్న జలాలపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సిపి రైతు విభాగం నాయకుడు ఎన్.వి.నారాయణ కుమారుడి రిసెప్షన్‌కు మంగళవారం వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరు సాంబశివారెడ్డి చిన్న జలాలపురం గ్రామంలోని ఆయన ఇంటికి వెళ్లి నూతన వధువరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మాజీ సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, సోదనపల్లి చెవిరెడ్డి, బొమ్మనభాస్కర్‌రెడ్డి, దిద్దుకుంట భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చిన్న జలాలపురంలో ఇంటింటికీ బిజెపి సుపరిపాలన కరపత్రాలు పంపిణీ

### - బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి



కరపత్రాలను పంపిణీ చేస్తున్న బిజెపి నాయకులు

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నజలాలపురం గ్రామంలో మంగళవారం బిజెపి మండల కన్వీనర్ బొమ్మన ఓబిరెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇంటింటికీ బిజెపి సుపరిపాలన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 11 సంవత్సరాల భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరిపాలనలో పేదలకు అమలు చేసినసంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మానవతి వెంకటయ్య, మల్లెల శ్రీనివాసులు, మదిరేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేద్దాం

### - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్



కరపత్రాలను పంపిణీ చేస్తున్న సిపిఐ నాయకులు

శింగనమల, ఆగస్టు 19 ప్రభాతవార్త

ఒంగోలులో 28వ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేద్దామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో సిపిఐ 28వ రాష్ట్ర మహా సభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నిత్యం పోరాటాలు చేస్తున్న శ్రమ జీవుల భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 28వ రాష్ట్ర మహా సభలు ఒంగోలు కేంద్రంలో ఈ నెల 20వ తేది నుంచి 25 వరకు ఘనంగా జరుగుతాయని కావున శ్రమజీవులు సీపిఐ నాయకులు, కార్యకర్తలు, వామపక్ష సానుభూతి పరులు సిపిఐ రాష్ట్ర మహా సభలకు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మధు యాదవ్, రైతు సంఘం మండల అధ్యక్షులు భయన్న, నియోజకవర్గ నాయకులు నారప్ప, లలితమ్మ, చాపల రామాంజి, బండి వెంకటరాముడు, శ్రీనివాసులు, రామాంజినే యులు, రామకృష్ణ, రవిరెడ్డి, సంజీవరాయుడు, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

## 24 నుంచి టిటిసి థియరీ పరీక్షలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త

టిటిసి థియరీ పరీక్షలు ఈ నెల 24 నుంచి ప్రారంభమవుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11:00 నుంచి మధ్యాహ్నం 1:00, మధ్యాహ్నం 2 నుంచి 3:00 వరకు, మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 వరకు పరీక్షలు మూడు సెషన్స్‌గా ఉంటుందని, నగరంలోని మొదటి రోడ్డులోని శారద బాలికల ఉన్నత పాఠశాలను పరీక్ష కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు ఐడి కార్డుతోపాటు హాల్ టికెట్‌ఌ డౌన్‌లోడ్ చేసుకుని తీసుకుని రావాలని తెలిపారు.

## ఎపిటిఎఫ్ గార్లదిన్నె మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతన కార్యవర్గ సభ్యులను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 19 ప్రభాతవార్త

ఎపిటిఎఫ్ గార్లదిన్నె మండల శాఖ కార్యవర్గ సమావేశం నగరంలోని ఉపాధ్యాయ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో మండల నూతన కార్యవరాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, ఎన్నికల అధికారిగా జిల్లా ఉపాధ్య క్షురాలు గాయత్రి, సహాయ అధికా రిగా రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్‌వలి హాజరైనారు. గార్లదిన్నె ఎపిటిఎఫ్ మండల గౌరవ అధ్యక్షులుగా ఎస్ఎల్ఎన్ ప్రసాద్, గౌరవ సలహాదారులుగా సి. నాగరాజు, మండల అధ్యక్షులుగా బి. పర్వతయ్య , ప్రధాన కార్యదర్శిగా మహేష్ , జిల్లా కౌన్సిలర్ లుగా రంగనాయకులు, కోటి గారి వన్నప్ప, గ్రేస్ విమలమ్మ, అనిల్ కుమార్, నారాయణ స్వామి, మండల ట్రెజరర్‌గా బి.బలరాముడు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సిరాజుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు గాయత్రి, రాష్ట్ర కౌన్సిలర్ సర్దార్ వలి మాట్లాడుతూ.. ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పరీక్ష విధానం చాలా అస్తవ్యస్తంగా ఉందనీ, పాత విధానాన్నే కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న డిఎలు, ఐఆర్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పెన్షన్ల రీసర్వేను రద్దుచేసి యథావిధిగా వికలాంగుల పెన్షన్లను కొనసాగించాలి

### - విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న డిమాండ్..



పెద్దన్న

కూడేరు, ఆగస్టు19 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా వికలాంగుల పెన్షన్ 6,000/, 10,000/,15,000/ రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే వికలాంగులకు పెన్షన్ పెంచి రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల సోదరుల ందరికీ పెన్షన్లు మంజూరు చేయడంతో వికలాంగులు వారి కుటుంబాలలో ఎంతో సంతోష ంగా ఉంటున్న సమయంలో ప్రస్తుతం రీసర్వే అనే పేరుతో దాదాపుగా పది, పదిహేను సంవత్సరాల నుండి పెన్షన్ తీసుకుం టున్న వికలాంగులను రీసర్వే పేరుతో అర్హతలేదని పెన్షన్ తీసేయడం సరైనది కాదని తక్షణమే ఈ సర్వేని రద్దుచేసి యథావిధిగా పెన్షన్లు ఇవ్వాలని, అలా జరగని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని అన్నారు. అలాగే రాష్ట్రంలో వికలాంగులకు జరుగుతున్న అన్యాయాన్ని ఎమార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు.

## గర్భవతులు క్రమంగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి..!

### - డాక్టర్ శివకృష్ణ



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రాప్తాడు, ఆగస్టు 19 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యందు డాక్టర్ శివకృష్ణ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివకృష్ణ మాట్లాడుతూ.. మండలములోని అన్ని గ్రామాలలో ఉన్న గర్భవతులకు ప్రత్యేక గర్భస్థ పరీక్షలు, హిమోగ్లోబిన్, రక్తపోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించామని తెలిపారు. రక్తం తక్కువ ఉన్న వారికి ఐరన్ సుక్రోజ్ ఇంజెక్షన్లు అందించారు. అలాగే స్కానింగ్‌ల కొరకు ఉన్నత ఆసుపత్రులకు పంపించామని అన్నారు. గర్భవతులు క్రమం తప్పకుండా నెలసరి పరీక్షలు చేయించుకోవాలని తెలియజేశారు. రక్త హీనత నివారణ గూర్చి, ఆసుపత్రి ప్రసవాల ప్రాముఖ్యతను గురించి ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్గించారు. అలాగే రక్త నివారణ కొరకు ఉచితంగా చిక్కీలను గర్భవతులకు అందచేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన 50మంది గర్భిణీ స్త్రీలకు పెట్లు చంద్రకాంత్ పెట్లు కళ్యాణ్ భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నరసింహ, అరుణ, ల్యాబ్ శ్రీధర్ బాబు, ఫార్మసీ ఆఫీసర్ మూర్తి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం ఉచిత మట్టి విగ్రహాల వితరణ కార్యక్రమం



మట్టి విగ్రహాలను చూపుతున్న ఆలయ ధర్మకర్తలు

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపూర్ శ్రీనివాస్ నగర్‌లో శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో ఆదివారం ఉదయం 10:30 గంటలకు వినాయక చవితి పురస్కరించుకుని దాతల సహాయ సహకారాలతో శ్రీవారి ఆశీస్సులతో ఉచిత మట్టి వినాయకుల విగ్రహాల వితరణ కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆళ్లగడ్డ రాము ఆలయ ధర్మకర్త శ్రీనివాస్ తెలిపారు. శ్రీవారి సేవకులచే ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ప్రతిష్టాత్మంగా జరుపబ డుతుందన్నారు. కావాల్సిన వారు టోకెన్ల కొరకు సదా శ్రీవారి సేవలో ఆళ్లగడ్డ రాము ఆలయ ధర్మకర్త శ్రీ సీతా రామాంజనేయ దేవస్థానం శ్రీనివాస్‌లను సంప్రదించాలని తెలిపారు. ఈ సందర్భంగా సెల్ ఫోన్ నెంబర్ 9849413713లో సంప్రదించాలని తెలిపారు.

**CHANGE OF NAME**

I, **SIVA SANKAR KODIDALLA** (old name) **S/o CHINNA NARAYANAPPA KODIDELA** residing at 1/89, Narasanayunikunta Anantapur Rural Ananthapuramu, 515001, A.P. Changing my name from **SIVA SANKAR KODIDALLA** (old name) to **SHIVA SANKAR KODIDELA** (new name). Hence forth, I am being **SHIVA SANKAR KODIDELA** for all transactions

**CHANGE OF NAME**

I, TALUPALA MAHAMMAD AZEMAL (Old Name) S/o TALAPULA MAHAMMAD YOUSUF Residing Door No.10-1013, Iqbal Road, Kadiri Town, Sri Satya Sai District, AP-515591, Change Of My Name as TALUPALA MAHAMMAD AZEMAL (Old Name) To **TALAPULA AJMAL** (New Name) Hence Forth My Name Being Called as **TALAPULA AJMAL** For All Purposes.

**CHANGE OF NAME**

I, GUDIBANDA MOHAMMED YASEEN (Old Name) S/o GUDIBANDA MOHAMMED RAFIQ Residing Door No.12-173a, Valisab Road, Kadiri Town, Sri Satya Sai District, AP -515591, Change Of My Name as GUDIBANDA MOHAMMED YASEEN (Old Name) To **GUDIBANDA MOHAMMAD YASEEN** (New Name) Hence Forth My Name Being Called as **GUDIBANDA MOHAMMAD YASEEN** For All Purposes.

**CHANGE OF NAME**

I, H. Venkatesulu is Father of No. 2616635M, Rank HAV Name Harijana Vannuru Swamy, Residing at D.No. 3-205, Vitlampalli (V), Kalyandurg (M), Anantapuramu District, A.P - 515763. I have changed My Name as H. Venkatesulu (Old Name) to **HARIJANA VENKATESULU** (New Name). This is kind information of all concerned. Vide Affidavit Dated 19.08.2025, before Notary M. Venkateswara Rao, Anantapuramu

**CHANGE OF NAME**

I, H. Ramakka is Mother of No. 2616635M, Rank HAV Name Harijana Vannuru Swamy, Residing at D.No. 3-205, Vitlampalli (V), Kalyandurg (M), Anantapuramu District, A.P - 515763. I have changed My Name as H. Ramakka (Old Name) to **HARIJANA RAMAKKA** (New Name). This is kind information of all concerned. Vide Affidavit Dated 19.08.2025, before Notary M. Venkateswara Rao, Anantapuramu

04ATP19_04ATP19.qxd 19-08-2025 PM 11:31 Page 1



# రాష్ట్ర సరిహద్దు స్టేజ్ వరకు శ్రీ శక్తి పథకాన్ని అమలు చేయండి

## ఏపీఎస్ ఆర్టీసీ ఎండి ద్వారక తిరుమలరావుకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి



ఏపీఎస్ఆర్టీసీ ఎండితో మాట్లాడుతున్న స్థానిక ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు

రాయదుర్గం ఆగస్టు 19 ప్రభాతవార్త

అంతరాష్ట్ర బస్సు సర్వీసులో రాష్ట్ర సరిహద్దు స్టేజ్ వరకు మహిళల ఉచిత ప్రయాణానికి అనుమతి ఇవ్వాలని ఏపీఎస్ ఆర్టిసి ఎండి ద్వారకా తిరుమలరావుకు రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం విచ్చేసిన ఆయనను స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో మంగళవారం ఎమ్మెల్యే కలసి వివిధ అంశాలపై వినతి పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా వివిధ రాష్ట్రాలతో సరిహద్దు ఉన్న ప్రాంతాల్లో రాష్ట్ర సరిహద్దు స్టేజ్ వరకు మహిళలకు ఉచిత ప్రయాణం అమలు చేయకపోవడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోందని వివరించారు. వెనుక పడ్డ రాయదుర్గం నియోజకవర్గంలో రాయదుర్గం నుండి కర్ణాటక సరిహద్దు ప్రాంతాలు చాలా దగ్గరలో ఉన్నాయని తెలిపారు. ఆయా ప్రాంతాలకు అనేక పల్లె వెలుగు బస్సులు అంతరాష్ట్ర సర్వీసులుగా నడుస్తున్నాయన్నారు. శ్రీ శక్తి పథకం అంతరాష్ట్ర సర్వీసులకు వర్తించకపోవడం వల్ల మహిళలు ఉచితంగా ప్రయాణించలేక పోతున్నారని వివరించారు.

రాయదుర్గం నుండి బళ్లారి కి వెళ్లే పల్లె వెలుగు బస్సులు ఆంధ్ర సరిహద్దు వరకు దాదాపు 48 కిలోమీటర్లు ప్రయాణం చేస్తాయని, ఆ తర్వాత కేవలం 11 కిలోమీటర్లు మాత్రమే కర్ణాటకలో ప్రయాణిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రాంతాలలో నడిచే పల్లె వెలుగు అంతర్రాష్ట్ర బస్సు సర్వీసుల్లో రాష్ట్ర సరిహద్దు స్టేజ్ వరకు శ్రీ శక్తి పథకాన్ని అమలు చేయడం వల్ల మహిళలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. రాయదుర్గం నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని అనేక సరిహద్దు ప్రాంతాల్లో ఇలాంటి సమస్యలే ఉన్నాయని వెల్లడించారు. ఇదివరకే ఉచిత ప్రయాణాన్ని అమలు చేస్తున్న కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో సరిహద్దు స్టేజ్ వరకు ఆ రాష్ట్రాల ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణాన్ని అమలు చేస్తున్నారని తెలియజేశారు. ఈ విషయంపై ద్వారకా తిరుమలరావు సానుకూలంగా స్పందించారు. ఇదివరకే ముఖ్య మంత్రితో ఈ అంశంపై ప్రాథమికంగా చర్చించడం జరిగిందని ఆయన వివరించారు. రాష్ట్ర సరిహద్దు స్టేజ్ వరకు అమలు చేయడం వల్ల ఆర్టీసీపై ఏ మేరకు అదనపు భారం పడుతుందో సమగ్ర వివరాలు అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారని ఎండి తెలియపరిచారు. వెనుకబడ్డ ప్రాంతమైన రాయదుర్గం నుండి గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే అనేక సర్వీసులను రద్దు చేశారని ఎండికి కాలవ వివరిం చారు. దానివల్ల విద్యార్థులు, మహిళలు, రైతులు ఎక్కువ ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. రాయదుర్గం నుండి తాళ్లకేర, గుడిసెలపల్లి, రంగసముద్రం, మేచ్చిరి, కెంచానపల్లి, గవి సిద్దేశ్వర, గోవిందవాడ, కూడ్లి గి, రంగచేడు, కలుగోడు, రాయంపల్లి, చెల్లికేర ప్రాంతా లకు నడిచే బస్సు సర్వీస్ లను యధావిధిగా పునరుద్ధరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు హామీ మేరకు మురడి నేమకల్లుకు తాను ప్రారంభించిన సర్వీసు ను కూడా రద్దు చేశారని, తిరిగి పునరుద్ధరించాలని విన్నవించారు. కళ్యాణదుర్గం నుండి కనేకల్ మీదుగా బళ్లారికి వెళ్లే రద్దయిన సర్వీసులను తిరిగి ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కనేకల్ మండలం నాగేపల్లికి ఓ సర్వీసు ప్రారంభించాలని కోరారు. రాయదుర్గం నుండి దూర ప్రాంతాలైన మంత్రా లయం, దావనగేర, నంద్యాల, కడపలకు బస్సు సర్వీసులు ప్రారంభి ంచాలని, అదేవిధంగా ధర్మస్థలం, నెల్లూరుకు సూపర్ లగ్జరీ బస్సులు నడపాలని కాలవ విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి నారా చంద్రబాబు పాలనలో పేద ప్రజల కళ్లల్లో ఆనందం

## - మడకశిర ప్రజలకు రూ.11.75లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత



చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ ఆగస్టు 19 ప్రభాతవార్త.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుల పాలనలో పేదల కళ్లల్లో ఆనందం కనిపిస్తోందని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలక మండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు అన్నారు. మడకశిరలోని తమ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీలు మంగళవారం అందించారు. 31మంది లబ్ధిదారులకు రూ.11,75,139 విలువ చేసే చెక్కులను మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు మాట్లాడుతూ: గత వైసీపీ ఐదేళ్ల పాలనలో జగన్మోహన్ రెడ్డి పేదల రక్తాన్ని జలగలా పీల్చాడు. కేవలం పప్పు బెల్లాల్లా అక్కడక్కడ పథకాలు నామమాత్రంగా అందించి ప్రచారాన్ని హోరెత్తించి తానే గొప్ప అని జగన్మోహన్ రెడ్డి బిల్డప్ ఇచ్చాడు. గతంలో చంద్రబాబు పేదలకు ఇచ్చిన మెరుగైన సంక్షేమ పథకాలన్నింటినీ అడ్డగోలుగా రద్దు చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రజలను ఆర్థికంగా అణగదొక్కాడు. కేవలం తాను ఇచ్చే పథకాలపై ప్రజలు ఆధారపడేలా కుట్రపూరితంగా వ్యవహరించాడు. సీఎంఆర్ఎఫ్ అనేది పేదలకు అందని ద్రాక్షగా మార్చిన నీచ చరిత్ర జగన్మోహన్ రెడ్డిది. ఐదేళ్ల వైసీపీ పాలనలో నరకం అనుభవించిన ప్రజలు జగన్మోహన్ రెడ్డిని 11సీట్లకే పరిమితం చేసి లెవన్ రెడ్డిగా మార్చి, తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చోబెట్టారు. నేడు సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని తిరిగి పునరుద్ధరించింది. ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధిని అడిగిన వెంటనే అందిస్తున్నారు. దీనివల్ల పేద ప్రజలు తమ అవసరాలను తీర్చుకుని ఆర్థికంగా బలపడుతున్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు తీసుకున్న ప్రతి కుటుంబం నేడు ఆనందంగా ఉంది. చంద్రబాబు, కూటమి ప్రభుత్వానికి పేదల అండ ఇలాగే కొనసాగితే ఈ రాష్ట్రంలో పేదరికమే లేకుండా చేయాలనేది చంద్రబాబు లక్ష్యం అని ఎం.ఎస్.రాజు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మున్సిపల్ చెర్మెన్ నరసింహ రాజు, రాష్ట్ర వక్కలిగ చెర్మెన్ లక్ష్మీనారాయణ . మండల కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి మహిళా ఉచిత బస్సు పథకం వల్ల ఆర్టీసీకి రెండు వేల కోట్ల భారం

## ఉచిత బస్సు పథకం విజయవంతం కావడంతో మహిళలలో ఆనందం 1,050 కొత్త బస్సులుతో పాటు మరో 1000 ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు - ఉచిత బస్సు పథకం వల్ల చాలా డిపోలలో పెరిగిన ఫ్రీక్వెన్సీ - ఆర్టిసి ఎండి ద్వారక తిరుమలరావు



కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపోను తనిఖీ చేస్తున్న ఎండి ద్వారకా తిరుమలరావు

కళ్యాణదుర్గం ఆగస్టు 19 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి మహిళ ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఆర్టీసీ సంస్థ పై రెండువేల కోట్ల మేరకు భారం పడుతుందని, దీనికి తోడు కొత్త బస్సుల కొనుగోలు నిర్వహణ వ్యయాలు కూడా సంస్థపై పడుతోందని ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు తెలిపారు. మంగళవారం కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపోను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండులో బస్సులో ప్రయాణిస్తున్న మహిళలను ప్రత్యేకంగా పలకరించి శ్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళా ప్రయాణికులు చాలా అనుకూలంగా ఉందని సంతోషం వ్యక్తం చేస్తున్నట్టు వివరించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ మహిళా ఉచిత పథకానికి ప్రభుత్వం అవసరమైన నిధులు సమకూర్చినా, కొత్త బస్సులు సిబ్బందిని నియమించుకొని వారికి శిక్షణా కార్యక్రమాలు లాంటి నిర్వహణ వ్యయాలను సంస్థ భరించాల్సి వస్తుందని అన్నారు. ఉచిత బస్సు పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఇప్పటికే 1,050 బస్సులను కొనుగోలు చేశామని, మరో 1000 ఎలక్ట్రిక్ బస్సులను కూడా కొనుగోలు చేయబోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఎలక్ట్రిక్ బస్సులలో కూడా ఉచిత ప్రయాణానికి అనుమతించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అంతరాష్ట్ర బస్సు సర్వీసులలో రాష్ట్ర సరిహద్దుల వరకు ప్రయాణించేందుకు అవకాశం కల్పించాలని మహిళల విజ్ఞప్తిని ఆయన దృష్టికి తీసుకురాగా, ప్రభుత్వ ఆదేశాల మేరకు అంతర్ రాష్ట్ర బస్సులలో ప్రస్తుతానికి ఉచిత బస్సు పథకం అమలు చేయడానికి వీలులేదని, ఇది విధానపరమైన ప్రభుత్వ నిర్ణయమని ఒక ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. అయితే ఈ సమస్యను చర్చల సందర్భ ంగా ప్రభుత్వం దృష్టిలో ఉందని తెలిపారు. కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండులో ప్రజా అవసరాలు దృష్ట్యా ప్రస్తుతమున్న ఆర్టీసీ బస్టాండ్ ను కొన్ని ప్లాట్ ఫారాలను విశ్వంత చేయాల్సిన అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకురాగా ఆయన స్పందించి వెంటనే మూడు ప్లాట్ఫారంలో నిర్మించేందుకు చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. అంతేకా కుండా మహిళలు ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల ఎక్కువ మంది ప్రయాణించే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్టాండ్ లో మహిళలకు అవసరమైన వాష్ రూమ్లు ఏర్పాటు చేయడంతో పాటు తాగు నీటి సౌకర్యాలను కూడా అవసరాల మేరకు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం ఆర్టీసీ గ్యారేజ్ లో కార్మికుల సమావేశాన్ని నిర్వహించి ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని అమలు చేయడంలో కార్మికులు చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. ఆర్టిసి ఎండి ద్వారకా తిరుమలరావు కళ్యాణదుర్గం ఆర్టీసీ బస్టాండ్ వద్దకు రాగానే రీజనల్ చైర్మన్ పూల నాగరాజు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలుకారు. అలాగే స్థానిక డిఎం రామచంద్ర గ్యారేజ్ అధికారులు ఇచ్చి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# పోక్సో కేసులో ముద్దాయికి 10 ఏళ్ల జైలు

## - బెదిరించినందుకు మరో మూడేళ్లు

హిందూపురం ఆగస్టు 19 ప్రభాతవార్త

15 ఏళ్ల అమ్మాయిపై లైంగిక దాడికి పాల్పడిన పోక్సో కేసులో ముద్దాయికి 10 సంవత్సరాలు జైలు శిక్ష 5000 జరిమానా, అమ్మాయిని బెదిరించి నందుకు మరో మూడు సంవత్సరాలు జైలు శిక్ష 3000 జరిమానా విధిస్తూ ఫోక్సో స్పెషల్ కోర్టు తీర్పు చెప్పింది. సెప్టెంబర్ఖి 2022లో హిందూపురం పట్టణ పోలీస్ స్టేషన్ క్రైం నెం. 09/2022, యు/ఎస్ 376, 343, 420, 506 ఐపీసీ, 3, 4 పోక్సో యాక్ట్ నందు నమోదు చేయబడిన కేసులో కోర్టు మంగళవారం పైన తెలిపిన తీర్పు వెలువరించింది. వివరాలు.. 2022 జనవరి 7వ తేదీన ఫిర్యాదుదారు తన 15 ఏళ్ల కుమార్తెను, పట్టణంలోని లక్ష్మీపురం కు చెందిన ముద్దాయి వడ్డే బెంగళూరు సుధాకర్ (వయసు 35) మాయమాటలు చెప్పి పెళ్లి చేసుకుంటాను అని నమ్మబలికి బెంగళూరు, కదిరిలోని ఒక లాడ్జ్‌కు తీసుకెళ్లి శారీరక దౌర్జన్యం చేయడం జరిగింది. ఘటనపై ఫిర్యాదుదారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, అప్పటి ఎస్సై దాదాపీర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా, దర్యాప్తు అధికారి సీఐ ఇస్మాయిల్ సాక్ష్యాధారాలతో నిందితుడిపై ఛార్జ్ షీట్ దాఖలు చేసారు. తప్పించుకొని తిరుగుతున్న ముద్దాయి సుధాకర్ ని ప్రస్తుతం పోలీసులు హిందూపురం వన్ టౌన్ పోలీసులు, లేపాక్షి పోలీస్ సహాయంతో బెంగళూరులో ఉన్న ముద్దాయి సుధాకర్ ని పట్టుకుని సబ్ జైల్ లోనే ఉంచి విచారణ చేయుంచారు. ముద్దాయి పై నేరారోపణలు రుజువు కావడంతో హిందూపురం పోక్సో కోర్టు న్యాయమూర్తి చిన్నబాబు సెక్షన్. 376 ఐపీసీ కింద నిందితుడికి 10 సంవత్సరాల కఠిన జైలు శిక్ష, రూ. 5,000/ జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. అదేవిధంగా సెక్షన్. 506 ఐపీసీ కింద 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ. 3,000/ జరిమానా విధించారు. ఈ కేసులో కీలక పాత్ర పోషించిన ఏపిపి లక్ష్మీనారాయణ, విచారణ అధికారి సీఐ ఇస్మాయిల్, హెడ్ కానిస్టేబుళ్లు శ్యామ్, నరసింహులు కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీనివాసులు జిల్లా ఎస్.పి. రత్న అభినందించారు.

# పరపతి పోరు..ప్రచార హోరు..!

**( మొదటి పేజీ తరువాయి )** తాడిపత్రి చేరుకొని ఆయన ప్రయత్నాలకు అడ్డుకట్ట వేస్తున్న జేసీ ప్రభాకర్ రెడ్డి సోమవారం కూడా ఓ దైవ కార్యాన్ని ఏర్పాటు చేసి అనుచరులను పెద్ద ఎత్తున సమీకరించడంతో పెద్దారెడ్డిని పోలీసులే అడ్డుకోవాల్సి వచ్చింది. దీంతో ఆయన మరోసారి హైకోర్టు వైపు చూడాల్సి వచ్చింది. ఈ తతంగమంతా గమనిస్తున్న నియోజక వర్గ ప్రజలు ఇద్దరి మధ్య జరుగుతున్న పరపతి పోరులో ఎలాంటి ఖర్చు లేకుండా ఇద్దరికీ రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం జరుగుతోందని చర్చించుకుంటున్నారు.

**ఃనవ్వులపాలవుతున్న నాలుగో సింహం :** గత ప్రభుత్వ హయాంలో ఓ డీఎస్పీతో పాటు పెద్దారెడ్డితో అష్టకష్టాలు పడ్డామని భావిస్తున్న జేసీ వర్గం 2024 ఎన్నికల రోజు నుంచే ప్రతిఘటించడం ప్రారంభించింది. నివురు గప్పిన నిప్పులా ఇద్దరి మధ్య ఉన్న వర్గపోరు పోలింగ్ మరుసటి రోజు భగ్గుమంది. ఆనాటి అల్లర్లను నిలువరించడంలో పోలీసులు పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో ఎన్నికల సంఘం జిల్లా ఎస్పీ, తాడిపత్రి డీఎస్పీ, సీఐలను సస్పెండ్ చేసింది. అప్పటి నుంచి పెద్దారెడ్డి రాకను అడ్డుకునే ప్రయత్నంలో తరచూ పోలీసులు పెద్ద సంఖ్యలో మోహరించాల్సి వస్తోంది. నియోజకవర్గంలో కూడా పెద్దారెడ్డి అడుగు పెట్టకూడదనేలా పోలీసులు తరచూ బందోబస్తు పనుల్లో నిమగ్నమవ్వాల్సి వస్తోంది. నియోజకవర్గంలో ఏ సమస్యలు లేవన్నట్లు సామాన్యుని సమస్యలను కూడా పట్టించుకునే స్థితిలో లేకుండా పోలీసులు పూర్తిగా ఈ రాజకీయ రచ్చపైనే దృష్టి సారించాల్సి వస్తోంది. ఇక్కడి పరిస్థితులను బేరీజు వేసిన ప్రభుత్వం సబ్‌డివిజన్ పోలీసు అధికారిగా ఓ ఐపీఎస్‌ను కేటాయించాల్సి వచ్చింది. ఈ నెల 18న పెద్దారెడ్డి కోర్టు ఆదేశాల మేరకు తాడిపత్రికి వస్తున్నారనే నేపథ్యంలో 600 మంది పోలీసులను కేటాయించడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. పోలీసులు డివిజన్ బెంచికి అప్పీలుకు వెళ్లారనే విషయం సామాన్య జనంలోకి వెళ్లకపోవడంతో పోలీసులు హైకోర్టు ఆదేశాలను కూడా అమలు చేయలేకపోయారనే అపవాదును జనంలో మూటగట్టు కున్నారు. 19న కూడా పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తున్నాడనే వార్తల నేపథ్యంలో పోలీసుల హడావుడి చర్చకు దారితీసింది. తాడిపత్రిలో సీఐ హమీద్‌ఖాన్‌పై దాడి, అక్రమ ఇసుక లారీలను నిలువరించడానికి ఏకంగా ఎమ్మెల్యేనే వర్షంలో గంటల తరబడి పోలీసు స్టేషన్ ఎదుట నిరసన తెలపాల్సి రావడం, ఇందుకు సీఐ క్షమాపణ చెప్పాల్సి రావడం వంటి ప్రత్యేక పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా తాడిపత్రిలో తరచూ నాలుగో సింహం నవ్వులపాలవుతోందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

# విద్యార్థుల ప్రతిభపై ప్రత్యేక దృష్టి సారించండి



విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న కలెక్టర్

**( మొదటి పేజీ తరువాయి )** పరీక్షల టైం టేబుల్, తల్లిదండ్రులకు అర్థమయ్యేలా తెలియచేయాలన్నారు. విద్యార్థులు ఏ సబ్జెక్ట్‌లో ఏ విధంగా బలోపేతం కావాలి, అనే అంశాలను స్పష్టంగా తెలియచేసి తల్లిదండ్రుల సహకారంతో పరిష్కార మార్గాలను సూచించాలని కలెక్టర్ పేర్కొన్నారు. తరుచుగా పేరెంట్ టీచర్స్ మీట్‌లను నిర్వహించడం ద్వారా విద్యార్థుల పఠన సామర్థ్యాలు, లోపాలు, మెరుగుదల మార్గాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు సమన్వయం తో ముందుకు సాగితేనే నాణ్యమైన విద్య సాధ్యమవుతుందన్నారు. అలాగే విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు సృజనాత్మక పద్ధతుల ద్వారా భోదించాలన్నారు. ప్రతి విద్యార్థి ప్రగతిపై వ్యక్తిగత శ్రద్ధ చూపించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యాలయ శాశ్వత భవన నిర్మాణానికి, సిబ్బంది నియామకానికి తన ద్వారా కేంద్రీయ విద్యాలయ సంఘటన్ కమీషనర్‌కు ఉత్తరం పంపించాలన్నారు. ప్రార్థనా మైదానాన్ని కాంక్రీట్ సిమెం ట్‌తో ఏర్పాటు చేయాలని, విద్యార్థుల వేచి వుండడానికి బస్ షెల్టర్, స్పీడ్ బ్రేకర్స్, క్రీడామైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆర్అ ండ్‌బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాసిన్ డిప్యూటి డైరెక్టర్ ఈ.శేషు, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి.కృష్ణారావు, ఆర్‌అండ్‌బి ఎస్ఈ సంజీవయ్య, కృష్ణప్ప, నాగరాజు, శశికళ, నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ ఫించన్లు ఏరివేత...!

**( మొదటి పేజీ తరువాయి )** తర్వాత ఫించన్‌కు అర్హత ఉందని గుర్తించి సర్టిఫికెట్ ఇస్తే ఆ సర్టిఫికెట్‌ను ఎంపీడీవో, కమిషనర్లకు అందజేస్తే ఫించన్‌ను పునరుద్ధరణ చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. అయితే ఆ విధంగా తొలగించిన వికలాంగుల ఫించన్లలో ఎంత మంది అర్హత సాధిస్తారో అన్నది వేచి చూడాల్సిందే.

**అప్పీలు చేసుకోవచ్చు ః డీఆర్‌డీఏ పీడీ శైలజ** అనంతపురం జిల్లాలో వికలాంగులకు సంబంధించి 9601 ఫించన్లు తొలగిస్తూ రెండు రోజులు క్రితం నోటీసులు ఇవ్వడం జరిగింది. అలా నోటీసులు అందుకున్న ఫించన్‌దారులు సంబంధిత పత్రాలతో ఆయా మండల ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లకు అప్పీలు చేసుకోనే అవకాశం వుంది. అలా అప్పీలు చేసుకున్న వారికి ఒక నోటీసు ఇచ్చి ఆసుపత్రిలో డాక్టర్‌తో చెకప్ చేయిస్తాం. డాక్టర్ ఇచ్చే సర్టిఫికెట్‌ను బట్టి తదుపరి చర్యలు తీసుకుంటాం.

# మీ పనితీరే.. మీ భవిష్యత్..!

**( మొదటి పేజీ తరువాయి )** సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిడిఎంఏ మాట్లాడుతూ రాష్ట్రంలో అనంతపురం ఈ సర్వేలో ఆఖరు స్థానంలో వుందని, ప్రత్యేకంగా ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల మేరకు రావాల్సి వచ్చిందన్నాడు. ఈ సర్వే జాతీయ స్థాయిలో కొనసాగుతోందని, ఈ సర్వే పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉద్యోగాలు ఊడిపోతాయన్నాడు. ఈ సర్వే బృందంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, మున్సిపల్ అడ్మిన్‌లతో కూడిన వుంటారని, ఈ సర్వే పట్ల ఇప్పటికే ప్రజల్లో అవగాహన వుందని, ఎక్కడైనా చిన్న చిన్న అనుమానాలు వస్తే వాటిని ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నాడు. విద్యావంతులైన యువత ప్రస్తుత బృందాల్లో వుందని, కేవలం నిర్లక్ష్యం వల్లే వెనుకబడుతునా న్నరని తెలుస్తోందన్నాడు. ఈ డిజిటలైజేషన్ సర్వే మూడు దశలు వుంటాయని, ఇప్పటికే రెండు పూర్తి చేశారని, ఇందులో దాదాపు 18వందల ఎకరాల ప్రభుత్వ స్థలాలను డిజిటలైజేషన్ చేశారని ఆయన తెలిపాడు. రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా అనంతపురంకు సర్వేకు అన్ని వసతులు కల్పిస్తే కనీసం స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశాడు.

కమిషనర్ బాలస్వామి మాట్లాడుతూ ఇప్పటికే రెండు దశలు పూర్తి చేశామని, మూడవ దశకు 45 రోజులు గడువు కోరాడు. దీనిపై స్పందించిన సిడిఎంఏ ప్రతి రోజూ చేసే సర్వేను పంపాలని, నిర్ధేశించిన మేరకు చేయనివారిని రప్పించి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడించాలని, అప్పటికీ స్పందించకపోతే ఏకంగా ప్రభుత్వం, బృందాల సభ్యులను ఉద్యోగాలనుంచి తొలగిస్తుందని హెచ్చరిం చాడు. అదేవిధంగా నిర్మాణం చేపట్టిన భవనాలకు పన్నులు సక్రమంగా వేశారా లేదో వారి పరిధి లో పర్యవేక్షించుకోవాలని లేకుంటే నవంబరు నెలలో థర్డ్ పార్టీ ర్యాండమ్ చెకప్ చేస్తుందని అందులో ఏవైనా తేడాలొస్తే అడ్మిన్‌లపై కఠిన చర్యలు వుంటాయన్నాడు. అనంతరం కౌన్సిల్ సమావేశపు హాలులో జిల్లాలో ని పురపాలక సంస్థ కమిషనర్లు, ఇంజనీరింగ్ అధికారులు, ఆరోగ్య విభాగం అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ప్లాస్టిక్ నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలపై నగర కమిషనర్ బాలస్వామి, సిడిఎంఏకి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి ఇప్పటివరకు ప్లాస్టిక్ నిషేధం కోసం తీసుకున్న చర్యలపై వివరించాడు. అదేవిధంగా స్వాతంత్ర్య దినోత్స వం సందర్భంగా ప్లాస్టిక్ నిషేధంపై ఏర్పాటు చేసిన శకటం కు జిల్లా అధికారులు అభినందించి ప్రథమ బహుమతిని అందజేసిందని తెలిపాడు. దీనిపై సిడిఎంఏ సంపత్‌కుమార్ కమిషనర్‌కు అభినందనలు తెలియజేశాడు. నగరంలో పాటు పట్టణాల్లో కమిషనర్ల పనితీరుపై ఆరా తీశాడు. పారిశుద్ధ్య నిర్వహణ పర్యవేక్షణలో కమిషనర్లు పనితీరు సరిగ్గా లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నాడు. అంతకమునుపు నగర పాలక సంస్థ కార్యాలయం ముందు ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా జూట్ బ్యాగుల తయారీ, వక్క, అరటి ప్లేట్లను, పాత చీరలతో తయారు చేసిన బా ్యగులను పరిశీలించి, తర్వాత కార్యాలయ ఆవరణంలో మేయర్ వసీం, కమిషనర్‌లతో కలిసి ఆయన మొక్కను నాటాడు. సమావేశం అనంతరం కంపోస్టు యార్డులో కుక్కల నియంత్రణకై నిర్వహిస్తున్న ఆపరేషన్ కేంద్రాన్ని పరిశీలించాడు. సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్‌తో నగరవీధుల్లో కుక్కల బెడదలను నివారించాల్సిన అవసరం వుందన్నాడు. ఈ సమావేశాల్లో నక్షా రాష్ట్ర ఇన్‌చార్జ్ శ్రీనివాస్, టౌన్‌ప్లానింగ్ ఇన్‌చార్జ్ ఏసిపి శిరీష, సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్‌తో పాటు ఆయా విభాగాల అధికారులు, సూపరిండెంట్‌లు, ఆయా పురపాలక సంస్థ కమిషనర్లు పాల్గొన్నారు.

# తాడిపత్రి అరాచకాలపై సిట్ తో విచారణ జరిపించాలి

అనంతపురం, ఆగస్టు 19 ప్రభాతవార్తబ్యూరో

అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి ఉన్నారా లేదా..? తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యేగా వ్యవహరిస్తూ అరాచకాలు చేస్తున్నారని, పోలీసులను అడ్డం పెట్టుకొని వైసిపి నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వైసిపి నేత, తాడపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ధ్వజమెత్తారు. తాడిపత్రిలో జరుగుతున్న అరాచకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిట్ వేసి విచారం జరిపించాలని, సిట్‌తో విచారం జరిపిస్తే నేను తప్పులు చేశానో జేసీ ప్రభాకర్ రెడ్డి తప్పులు చేశారో తేలుతుందని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం అనంతపురంలో జరిగిన విలేకరుల సమావేశంలో కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ..నేను వెదవలతో రాజకీయాలు చేయదలుచుకోలేదని.. కానీ తప్పనిసరి పరిస్థితుల్లో జేసీ ప్రభాకర్ రెడ్డి లాంటి వారితో రాజకీయాలు చేయాల్సి వస్తోందన్నారు. నేను తాడిపత్రికి ఎక్కడ వస్తానో అని.. జెసి నిద్రలో కూడా కలవరించుకుంటున్నాడని ఆయన జోష్యం చెప్పారు. హైకోర్టు ఒక ఆర్డర్ ఇస్తే దానిని అమలు చేయకుండా.. నన్ను ఆపేందుకు 700 మంది పోలీసులను తాడిపత్రిలో పెడుతున్నారంటే పోలీసులు వ్యవస్థ ఏ విధంగా పనిచేస్తుందో అర్థమవుతోందన్నారు. రోజురోజుకీ పోలీసుల మీద ప్రజలకు నమ్మకం పోతుందని అని పెద్దారెడ్డి అభిప్రాయపడ్డారు. నేను ఇంటి నుంచి బయలుదేరగానే జెసి ప్రభాకర్ రెడ్డి తన ప్రైవేట్ సైన్యానికి, అనుచరులను ఇంటి వద్దకు రావాలంటూ మెసేజ్‌లు పెడుతున్నారన్నారు. పైగా తనను ప్రజలు అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నారని జెసి ప్రభాకర్ రెడ్డి పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆయన ఆరోపించారు. తాడిపత్రిలో నన్ను వాస్తవంగా ప్రజలు అడ్డుకుంటే నా ఇంటిని కూడా జేసీ ప్రభాకర్ రెడ్డికే రాసిచ్చేస్తానని పెద్దారెడ్డి వెల్లడించారు. అసలు తాడిపత్రి నియోజకవర్గానికి ఎమ్మెల్యే ఉన్నాడో లేదో అర్థం కావడం లేదన్నారు. తన కుమారుడు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి ప్రజల వద్దకు వెళ్లినా జేసీ ప్రభాకర్‌రెడ్డి ఓర్చుకోలేదని విమర్శలు చేశారు. తాడిపత్రి నియోజకవర్గం అంటే ఒక మున్సిపాలిటీ మాత్రమే కాదన్న విషయాన్ని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలుసుకోవాలని హితువు పలికారు. తాడపత్రికి ఎప్పుడు వెళ్లాలనుకున్న పోలీసుల ద్వారా అడ్డుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి ధ్వజమెత్తారు. తాడిపత్రికి వెళ్లాలంటే వీసా కావాలా..? జేసీ ప్రభాకర్ రెడ్డి అనుమతి కావాలా..? అని ఆయన ప్రశ్నించారు. నాపై పోలీసుల ఆంక్షలు దుర్మార్గం. నేను ఎక్కడికి వెళ్ళినా పోలీసులు వెంటపడుతున్నారు. తాడిపత్రి పోలీసుల వైఖరి ఏకపక్షంగా ఉంది. తాడిపత్రిలో వైసీపీ నేతలపై జేసీ వర్గీయులు దాడులు చేస్తున్నా.. పోలీసులు పట్టించుకోవడం లేదు అని ఆయన ఆరోపించారు. తాడపత్రి నియోజకవర్గంలో నాకు 80,000 ఓట్లు వచ్చాయని చెబుతూ..జేసీ ప్రభాకర్ రెడ్డికి దమ్ము ధైర్యం ఉంటే అభివృద్ధిలో పోటీ పడాలి అని ఆయన సవాల్ విసిరారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి టౌన్, ఆగస్టు 19, ప్రభాతవార్త

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత టిడిపి కార్యకర్తలపై ఉందని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నియోజవర్గ టీడీపీ కన్వీనర్లతో పల్లె సింధూర రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు ప్రతి ఏటా రూ.20వేలు మంజూరు లో భాగంగా తొలివిడుతుగా రూ.7 వేలు రైతు ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. అదే విధంగా తల్లికి వందనం, స్రీ శక్తి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని వెల్లడించారు. పెన్షన్ పెంపు కార్యక్రమంతో దేశంలోనే అత్యధిక పెన్షన్ మం జూరు చేస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమే అన్నారు. ఇన్ని కార్య క్రమాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని, ము ఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడును ప్రజలు జీవితాంతం గుర్తు పెట్టుకో వాలని కోరారు. అదే విధంగా టీడీపీ కార్య క్రమాల ను ఏ మాత్రం నిర్లక్ష్యం చేయవద్ద ని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజ కవర్గ కన్వీనర్లు బోయ రామాంజనేయులు, శెట్టి వారి జయచంద్ర , మైలే శివశంకర్ ,ఒలిపి శ్రీనివాసులు,, రామకృష్ణ, గోపాల్ రెడ్డి ,మల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ నివారణపై వైద్యాధికారులకు డివిజన్ స్థాయి శిక్షణ

అనంతపురం వైద్యం ఆగస్టు 18 ప్రభాతవార్త

క్యాన్సర్ వ్యాధి నివారణపై వైద్యాధికారులకు డివిజన్ స్థాయి శిక్షణ కార్యక్రమం జిల్లా కేంద్రంలోని డిఎం అండ్ హెచ్ ఓ కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి హాజరై మాట్లాడుతూ ఎన్సీడీసీడీ 3.0 పేరుతో చేపట్టిన సర్వేలో క్యాన్సర్ వ్యాధిగ్ర స్థులతో పాటు అనుమానిత లక్షణాలున్న వారిని గుర్తించగా చాలామందికి లక్షణా లున్నా పరీక్షలకు ముందుకు రావట్లేదు. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రమాణా లకు అనుగుణంగా సమాచారం వెల్లడి కావట్లేదు. బాధితులను పక్కాగా గుర్తించేందుకు ప్రభుత్వం ఎన్సీడీసీడీ 4.0 పేరుతో త్వరలో ప్రత్యేక సర్వే ప్రారంభించబోతోంది. ఈ నెల 21 నుంచి జిల్లాలోని వైద్యులందరికీ శిక్షణ ఇచ్చేందుకు సన్నాహాలు పూర్తి చేశారు. మధుమేహం, రక్తపోటు మరియు క్యాన్సర్ బాదితులను గుర్తించేందుకు ఏటా ఆరోగ్య సర్వేలు చేపడుతున్నారు.

శిక్షణ అనంతరం క్షేత్ర స్థాయి సర్వేలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటికి వెళ్ళి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి అనుమానితులను ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఆంకాలజీ ఓపినంబర్ 222 విభాగానికి రిఫరల్ సర్వీస్ ద్వారా పంపి తదుపరి అవసరమైన పరీక్షలు నిర్వహిస్తారుని ఆమె తెలిపారు. ఇప్పటికే గుర్తించిన వారికి వెంటనే చికి త్స బాధితుల గుర్తింపునకు ప్రత్యేక సర్వే క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి అనంతపురం సర్వజన వైద్యశాల క్యాన్సర్ విభాగంలో పరీక్షలు నిర్వహించి చికిత్స అందించనున్నారు. అనుమానితులకు మరిన్ని పరీక్షలు చేయ నున్నారు. కొత్తగా చేపట్టే సర్వేలో వ్యాధి నిర్ధారణ అయిన అందరికీ తప్పనిసరిగా చికిత్స చేయించాలని నిర్ణయించారు. జిల్లాలోని అన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్లలో పని చేస్తున్న 131 మంది వైద్యులకు ఈ నెల 21 నుంచి రెండ్రోజులపాటు క్యాన్సర్ వ్యాధిగ్రస్థుల గుర్తింపునకు చేపట్టే సర్వే నిర్వహణపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లాలో ఎన్ సీడీసీడీ 3.0 సర్వే లోపరీక్షలు చేయాల్సింది 19,22,991మందికి గాను ఇప్పటివరకు 13,42,843 మందికి పరీక్షలు నిర్వహించామని పేర్కొన్నారు

# కొత్త బార్ ఏర్పాటు పాలసీ మరింత సులభతరం

అనంతపురం వైద్యం ఆగస్టు 18 ప్రభాతవార్త

ప్రభుత్వం విడుదల చేసిన కొత్త బార్ పాలసీ బార్లు ఏర్పాటు చేయడానికి మరింత సులభతరం చేసిందని కావున ఆశావాహులు పెద్ద ఎత్తున బార్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయాలని ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య సూచించారు. ఎక్సైజ్ సూపరిండెండెంట్ కార్యాలయంలో సోమవారం బార్ లైసెన్స్ ఆశించే ఆశావాహులతో సమావేశం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ బార్ల కొత్త పాలసీ ప్రకారం బార్లను వేలం పద్ధతిలా కాకుండా, లాట్ల డ్రా పద్ధతి ఆధారంగా కేటాయిస్తారని, కోత్త విధానములో బార్‌లకు రూ.5 లక్షల ఏకరీతి అప్లికేషన్ ఫీజుతో పాటు 10 వేల ప్రాసెసింగ్ ఫీజును మాత్రమే అమలు చేస్తన్నట్లు తెలిపారు. బార్ల వ్యాపార వేళలో సవరించబడ్డాయని అలాగే మందు లాట్లు కోసే సమయంలో చెల్లించే టాక్స్ లు, లైసెన్స్ ఫీజు వాయిదా పద్ధతిలో చెల్లించే వెసులుబాటు వంటి నిబంధనలు ఉన్నాయని ఎక్కువమంది ఆశావాహులు దరఖాస్తు చేసుకొని లాటరీ ప్రక్రియలో పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఈ ఎస్ రామ్మోహన్ రెడ్డి ఏ ఈ ఎస్ రేవతి ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ జయ నాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.